# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





అమలాపురం పట్టణం ఈదరపల్లి వద్ద రెండు కోట్ల రూ. వంతెన నిర్మాణం : కలెక్టర్ మహేశ్ కుమార్



అనంతపురము | సంపుటి:02 | సంచిక:189 | గురువారం | మార్చి 20, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Ananthapuramu, Eluru, Kadapa, Kakinada, Vijayawada, Circulated at AndhraPradesh & Telangana


రాలి పోతున్నాయి సార్ అక్షర సమిధలు... వారి ఆత్మకు శాంతి కలిగించలేరా...

# ముఖ్యమంత్రి గారు మేమేం పాపం చేశాం...?

## మా వారి మరణాలు మీకు కానరాలేదా..?






-మీడియా మొఘల్ రామోజీ లాంటి గౌరవం అడగలేదు...
-ప్రజా సమస్యలకోసం పరితపిస్తున్న పత్రికలను గుర్తించండి..
-పతనావస్థకు కు చేరుకుంటున్న పత్రికా వ్యవస్థను కాపాడండి...
-అందరికి ప్రమాదం జరిగితే పరిహారం ఇస్తున్నారు ..
-ఫ్యాక్టరీల ప్రమాదంలో జరిగితే పదవులు కూడా ఇస్తున్నారు...
-రాజకీయ నాయకులకు అండగా ఉంటున్నారు ..
-నాలుగో స్తంభానికి మాత్రం నూకలు కరవవుతున్నాయి ..
-నాలుగో స్తంభం చేసిన నేరమేమిటి...
-మూడు స్తంభాలకు మూలం నాలుగో స్తంభం కాదా...
-అక్షరసమిధలను ఆదుకొండయ్యా ...

(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

ఒకరి కోసం ఒకరు వ్రాసుకునేది పత్రిక. కాలక్రమంలో అందరి కోసం ఎందరో వ్రాసేది పత్రికగా పరిణామం చెందింది. అచ్చు యంత్రాలు అనుభవంలోకి వచ్చాక దిన, వార, మాస, పక్ష పత్రికలు వచ్చాయి. జర్నలిజం అనేది ఒక పవిత్ర బాధ్యత అయ్యింది ఆనాడు. ఈ నాడు జర్నలిజం యర్నలిజం గా మారి పోయింది.

మిగతా 2లో

# జీవో 117కు ప్రత్యామ్నాయం తీసుకువస్తాం

-ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచేందుకు కృషి
-మండలిలో విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేష్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

మరావతిః రాష్ట్రంలో గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 117కు ప్రత్యామ్నాయం తీసుకువస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. పాఠశాలలు, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణపై మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జీవో 117 వల్ల మొదటి తరగతి నుంచి పదో తరగతి వరకు 10,49,596 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారు. 10 మంది పిల్లల కంటే తక్కువున్న పాఠశాలలు 2021-22లో 1215 ఉంటే.. అది 5312కు పెరిగాయి. అంటే నాలుగురెట్లు ఎక్కువగా పెరిగాయి. 20 మంది విద్యార్థుల కంటే తక్కువ ఉన్న పాఠశాలలు 5,520 ఉంటే, అది 14,052 పాఠశాలలకు పెరిగాయి. సింగిల్ టీచర్స్ ఉన్న పాఠశాలలు 12,512 ఉన్నాయి. పాదయాత్రలో హామీ మేరకు జీవో 117కు ప్రత్యామ్నాయం తీసుకురావడం జరుగుతోంది. ఒక్క పాఠశాలను కూడా మూసివేయబోం. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు



పెంచేందుకు కృషిఅందరినీ భాగస్వామ్యం చేసి ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచేందుకు కృషిచేస్తున్నాం. 60 మంది కంటే ఎక్కువ విద్యార్థులు ఉంటే..వన్ క్లాస్, వన్ టీచర్ అందిస్తున్నాం.

మిగతా 2లో

# ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య కీలక ఒప్పందం.. చంద్రబాబును ప్రశంసించిన బిల్ గేట్స్

-ఢిల్లీలో సీఎం చంద్రబాబు పర్యటన
-బిల్ గేట్స్ తో కీలక సమావేశం
-కీలక రంగాల్లో సహకారంపై లోతైన చర్చ
-ఒప్పందంపై సంతకాలు చేసిన ఇరువర్గాలు

న్యూఢిల్లీ:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య అవగాహన ఒప్పందం కుదురింది. ఆరోగ్య సంరక్షణ, మెడ్‌టెక్, విద్య, వ్యవసాయం వంటి కీలక రంగాలలో తక్కువ ఖర్చుతో కూడుకున్న, విస్తరించదగిన పరిష్కారాలను అనుసంధానించడం ద్వారా ప్రజల సంక్షేమం కోసం సాంకేతికతను ఉపయోగించడమే ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశ్యం. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రాభివృద్ధి దిశగా ఇరువురు అనేక అంశాలపై లోతైన చర్చ జరిపారు. ఈ సందర్భంగా ఒప్పందంపై సంతకాలు జరిగాయి.ఈ అవగాహన ఒప్పందం ఏపీ గవర్నమెంట్, గేట్స్ ఫౌండేషన్ మధ్య వ్యూహాత్మక



సహకారానికి రూపకల్పన చేస్తుంది. దీనిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించిన భాగస్వాములకు, రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలలో వివిధ ప్రయోజనాల కోసం గేట్స్ ఫౌండేషన్ మద్దతు ఇస్తుంది. ఈ భాగస్వామ్యం ద్వారా ఆరోగ్య విశ్లేషణ, ఆటోమేటెడ్ డయాగ్నస్టిక్స్ కోసం ఏఐని ఉపయోగించడం జరుగుతుంది.


మిగతా 2లో

# వైఎస్సార్సీపీకి మరో షాక్ .. ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా



2

# మంద కృష్ణతో విభేదాలు లేవు, ఆయన నాకంటే మోదీని ఎక్కువగా నమ్ముతున్నారు -రేవంత్ రెడ్డి



# అభివృద్ధిలో అగ్రపథంలో ఉంటే 75%ప్రజలు పేదరికంలో ఎందుకుంటారు?

- రాష్ట్రాల తీరుపై సుప్రీంకోర్ట్ అసహానం

న్యూఢిల్లీ:దేశంలో కొన్ని రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. అభివృద్ధి విషయానికొస్తే అగ్రపథంలో ఉన్నామని, సంక్షేమ పథకాల ప్రస్తావన రాగానే 75 శాతం ప్రజలు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారని చెబుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసింది.సంక్షేమ పథకాలకు సంబంధించిన రాయితీలు నిజమైన లబ్ధిదారులకు మాత్రమే అందాలని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటీశ్వర్ సింగ్ నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం తేల్చిచెప్పింది. కానీ అనర్హులకు కూడా రాయితీలు అందుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. దేశంలో రేషన్‌కార్డు ప్రస్తుతం పాపులారిటీ కార్డుగా మారిపోయిందని పేర్కొంది. రేషన్ కార్డులను పెద్దసంఖ్యలో జారీచేస్తున్నట్లు చెబుతున్న రాష్ట్రాలు తలసరి ఆదాయం విషయానికి వస్తే మాత్రం బాగా పెరుగుతోందని నివేదిస్తున్నాయని సుప్రీంకోర్టు ఆశ్చర్యం



వ్యక్తం చేసింది. ఇది ఎలా సాధ్యమని మండిపడింది. కోవిడ్ సమయంలో వలస కార్మికుల కష్టాలపై సుమోటోగా విచారణ చేపట్టిన సందర్భంగా సుప్రీంకోర్టు ఈ కీలక వ్యాఖ్యలు చేసింది.

ప్రజాభూమి

## పలాస జాతీయ రహదారిపై దగ్ధమైన బైకు

ప్రజాభూమి పలాస:
పలాస సమీపంలో జాతీయ రహదారిపై బుధవారం మధ్యాహ్నం ఓ ద్విచక్ర వాహనం దగ్ధమైంది పలాస మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన యువకుడు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి యువకుడా అప్రమత్తమై బైకు వదిలి పరుగులు తీశాడు ఎండ తీవ్రతకు మంటలు చెలరేగాయ లేక ఇంకేమైనా కారణాలు తెలియాల్సి ఉంది.



## ముఖ్యమంత్రి గారు మేమేం పాపం చేశాం...?

మొదటిపేజీ తరువాయి
ప్రజల కోసం సమాచారం అనే దృష్టితో పత్రికలు వెలువడ సాగాయి. "చరిత్ర రచనకు మొదటి అక్షరాన్ని రాసేది జర్నలిజం" అనే భావన ప్రబలింది. నన్నయగారు "వార్తయందు జగతి వర్థిల్లుచుండు" అని ఏ ఉద్దేశ్యంతో చెప్పాడో గానీ, వార్త ద్వారా జగదోద్ధారణ ఒక లక్ష్యంగా మారింది. వర్తకులు తెచ్చింది వార్త అనే ఒకనాటి సూక్తి మారిపోయింది. ప్రజల రాజకీయ సాంస్కృతిక స్థాయికి పత్రికలు గీటురాయి అనే భావంతో తెలుగు పత్రికా రంగం సామాజిక బాధ్యతతో శుభారంభం పలికింది. క్రీ.పూ. 50 నాటికే రోమన్లు వగైరా ప్రాచీన జాతుల వారికి పత్రికలు వ్రాసిన అలవాటు ఉండేది. కానీ, అచ్చులో ఈనాటి పద్ధతిలో వార్తాపత్రికలు నేటికి సరిగ్గా 500 ఏళ్ళ క్రితం ప్రారంభ మయ్యాయి స్వాతంత్రానికి పూర్వం ఇంకా పేర్కొనదగిన పత్రికలు ఎన్నో ఉన్నాయి. స్వాతంత్ర్యము తరువాత జాతిని ప్రభావితం బ్ చేసే ఏక నాయకత్వం గానీ, ఉద్యమాలుగానీ లేకపోవటాన వ్యాపారం ముఖ్యమై సమాజ బాధ్యత అనేది రెండవ ప్రాధాన్యం అయింది. సౌందర్య పోషకాలను దట్టంగా కూరి పత్రికని జనం పైకి వదలాల్సిన పరిస్థితి ఏర్పడింది. పరిశోధనాత్మక, వ్యాఖ్యానాత్మక జర్నలిజాలు రాజకీయ పత్రికలలో ప్రధానాంశాలయాయి. పత్రికా యాజ మాన్యాల మధ్య వైరాలు రాజకీయాలను శాసించే స్థితికి వెళ్ళాయి. పత్రికల స్థాపనలోని ఆనాటి మౌలిక అంశాలేవీ ఈనాటి పాత్రికేయ ప్రపంచంలో కనబడక పొయినప్పటికీ, ఆశ చావని, నిబద్ధత వదలని, విలువలు కొల్పోని యజమానులు, సంపాదకులు ఇంకా ఉన్నారు. వారి వలనే జాతి సంస్కారయుతంగా మన గలుగుతోంది. చిత్ర మాసపత్రికలో తెలుగు పత్రికల చరిత్రపైన వ్యాసం వ్రాయమని కోరటమే ఇందుకు సాక్ష్యం.ఇంతటి ఘనత ఉన్న పత్రికా వ్యవస్థలో ప్రధాన భూమిక పోషిస్తున్న పత్రికా సంపాదకులు తమ శ్వాస విడిచి పెడితే కనీసం స్మశాన ఖర్చులకు ఆపన్న హస్తం కోసం ఎదురు చూసే దౌర్భాగ్య స్థితిలో ఉన్నామని అనుకుంటే గుండె తరుక్కు పోతుంది.దేశానికి స్వాతంత్ర్యం రావడానికి కీలకమైన పాత్ర పోషించింది పత్రికలే.ప్రభుత్వాల మార్పు..ప్రభుత్వ ఉనికి కూడా పత్రికా రంగం మీద ఆధారపడి ఉన్నా ఆ రంగం గంగ లో తొక్కబడుతోంది.ఈ రాష్ట్రంలో సుమారు అర్హులైన జర్నలిస్టులు 30 నుంచి 40 వేల మంది ఉంటారు.ఐదు కోట్ల ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ ఏ క్షణం ఏకి జరిగిన సూర్యుడు హస్తమించిన చంద్రోదయం అయిన రాత్రి పగలు తేడా లేకుండా పని చేసే జర్నలిస్టుల జీవితాలు చితికి పోతున్నా ప్రభుత్వాల నుంచి పరామర్శ కూడా లేని స్థితిలోకి పోయింది. దనార్జనేద్యేయంగా నడుపుతున్న ఎన్నో ఫ్యాక్టరీలలో ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయినవారికి కోట్లు ఇస్తున్న ఈ ప్రభుత్వాలు ఒక జర్నలిస్టు చనిపోతే ఆఖరికి అర్ధరూపాయి సహాయం చేయలేని స్థితిలో ఉన్నాయి.ఒక ఉద్యోగి తన పదవీ కాలం ముగిసినా బ్రతికి ఉన్నంత వరకు పింఛన్ ఇచ్చి ఆదుకొంటున్న నేపథ్యంలో జర్నలిస్టు జీవనం దుర్భరంగా ఉన్నా దమిడి ఇవ్వలేక పోతున్నారు. ఇటీవల మీడియా మొఘల్ రామోజీరావు వర్ధంతి కూటమి ప్రభుత్వం ఎంత గొప్పగా ఎన్ని కోట్లుపెట్టి చేసిందో అందరికి తెలిసిందే.కనీసం అంత పెద్ద స్థాయిలో కాక పోయిన అందులో పదవ వంతు పత్రికల మనుగడకు కేటాయిస్తే ఎంతో కొంత చితికి పోతున్న కుటుంబాలకు కాస్త ఊరట కల్పించే అవకాశం లేక పోతుందా అని అభ్యరిస్తుంది పత్రికా లోకం.ముఖ్యమంత్రి చంద్రబాబు అంటేనే మీడియా కు వరమని అనుకుంటున్న గా కూటమి ప్రభుత్వం లో రాలిపోతున్న అక్షర సమిదలకు ఆదుకోవాలని ఆవేదన చెందుతుంది పత్రికాలోకం.

## పలువురికి సంతాపం..






మీడియా రంగంలో ఉంటూ అలుపెరగని పోరాటం చేస్తూ అక్షరమనే ఆయుధంతో పోరాడి ఓడిన పలువురి ఎడిటర్ లు ,జర్నలిస్టుల కు ఘనంగా నివాళులర్పించారు. బుధవారం వార్తప్రభ కార్యాలయంలో ఇటీవల మరణించిన రాజన్న రాజ్యం సంపాదకులు కలీళ్,నేతాజీ పత్రిక ఓనర్ శర్మ,హేళపురి న్యూస్ పత్రిక ఎడిటర్ విజయ్,జర్నలిస్టు బాలు అకాల మరణాలకు చింతిస్తూ వారి పవిత్ర ఆత్మలకు శాంతి కలగాలని సీనియర్ పాత్రికేయులు ఎంప్యానల్మెంట్ అసోసియేషన్, జర్నలిస్టుల అసోసియేషన్, పత్రికా సంపాదకుల సంఘం తరుపున శ్రీరామ్ యాదవ్,వల్లూరి ప్రసాద్ ,కుర్మా ప్రసాద్ బాబు, కాకుమాని వెంకట వేణు, రామమోహన్ రెడీ తదితరులు మృతులకు నివాళులు అర్పించారు. అంతకుముందు వారి సేవలను కొనియాడుతూ ఈ అకాల మరానాలపై ఆవేదన వ్యక్తంచేశారు. మృతి చెందిన కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ప్రభుత్వ ఆదరణ లేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు.





## జీవో 117కు ప్రత్యామ్నాయం తీసుకువస్తాం

మొదటిపేజీ తరువాయి
7 నుంచి 8వేల మోడల్ ప్రైమరీ పాఠశాలలు ఏర్పాటుచేస్తాం. ప్రతి పంచాయతీకి మోడల్ స్కూల్ ఇవ్వాలని కోరుతున్నారు. రెండో విడతలో ప్రతి పంచాయతీ మోడల్ స్కూల్ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

అది సాధిస్తాం. అప్పర్ ప్రైమరీ స్కూల్స్ ను కొనసాగిస్తాం. ప్రీ స్కూల్స్ విషయంలో ఫ్రేమ్ వర్క్ పై చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. విద్యలో కాషాయికరణపై ఆధారాలు ఉంటే బయటపెట్టాలిఅంతకు ముందు విద్యలో కాషాయికరణ అంటూ వైసీపీ ఎమ్మెల్సీ పండుల రవీంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారా లోకేష్ అభ్యంతరం వ్యక్తం చేశా రు. కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా విద్యార్థులు బాగా చదువుకోవాలని కోరుకునే వ్యక్తులం మనం. కరిక్యులమ్ విషయంలో మతాన్ని తీసుకురావడం సరికాదు. వైసీపీ హయాంలో ఇచ్చిన డిక్షనరీలో దేవుడు అంటే అర్థం ఏమిటి? ఇస్లాం గురించి మాట్లాడారు, క్రిష్టియానిటీ గురించి మాట్లాడారు. హిందూమతం గురించి ఎక్కడా మాట్లా డలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేవుడు అందరివాడు.. ముస్లీం, క్రిష్టియన్, హిందూ అయినా అందరివాడని మేం పెట్టాం. ఏమతాన్ని కించపరచలేదు. అనవసరమైన వివాదాన్ని లేవనెత్తుతున్నారు. విద్యలో కాషాయికరణపై ఆధారాలు ఉంటే బయటపెట్టాలి. మేం తీసుకువచ్చిన పుస్తకాల్లో కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా తీసుకువచ్చాం. విద్యారంగంపై చర్చలో పాల్గొనకుండా వైసీపీ సభ్యులు ఎందుకు పారిపోయారు. సభను తప్పుదారి పట్టించడం సరికాదు.

కాషాయికరణపై సభ్యుని వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి. లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. దీనిపై నేను నిరసన వ్యక్తం చేస్తున్నాను.

దక్షిణ భారతదేశంలో గత ప్రభుత్వం ఎన్ఈపీ అమలుచేస్తే.. వైసీపీ హయాంలో సింగిల్ మేజర్ సిస్టమ్ ను తీసుకు వచ్చారన్నారు. ఈ అంశంపై మండలి పక్ష నేత బొత్స సత్యనారాయణ స్పందిస్తూ.. రికార్డులు చూసి సభ్యుని వ్యాఖ్యలు తొలగించాలన్నారు.

## వైఎస్సార్సీపీకి మరో షాక్ .. ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
మర్రి రాజశేఖర్ శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేను రాజును కలిసి రాజీనామా పత్రం అందజేశారు. స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేసారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని కోరారు. మర్రి రాజశేఖర్ పదవీ కాలం 2029వరకూ ఉంది. త్వరలో తెలుగుదేశం గూటికి మర్రి రాజశేఖర్ చేరనున్నట్లు సమాచారం. రాజీనామా ఉపసంహరించుకోవాలని ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ కోరారు.చిలకలూరిపేట ఇన్చార్జిగా విడదల మాజీ మంత్రి రజనీని నియమించడం పట్ల మర్రి రాజశేఖర్ తీవ్ర అసంతృప్తిగా ఉన్నారు. రజనీని వైఎస్సార్సీపీ ఇంచార్జిగా నియమించిన నాటి నుంచి రాజశేఖర్ వైఎస్సార్సీపీకి దూరంగా ఉంటున్నారు. మర్రి రాజశేఖర్ రాజీనామా చేస్తున్నారని తెలిసిన వెంటనే వైఎస్సార్సీపీ నేతలు లాబీలో ఆయనతో మాట్లాడేందుకు ప్రయత్నించారు. తాను నిర్ణయం తీసుకున్నానని రాజశేఖర్ తేల్చి చెప్పారు. వైఎస్సార్సీపీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్లు మర్రి తెలిపారు.ఇప్పటివరకూ నలుగురు ఎమ్మెల్సీలు వైఎస్సార్సీపీకి రాజీనామా చేసారు. పోతుల సునీత, బల్లి కళ్యాణ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, జయమంగళ వెంకటరమణ ఇప్పటికే రాజీనామా చేయగా మర్రి రాజశేఖర్ రాజీనామాతో వైఎస్సార్సీపీ అసంతృప్త ఎమ్మెల్సీల సంఖ్య 5కు పెరిగింది. మర్రి రాజశేఖర్ బాటలో మరికొందరు వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీలు ఉన్నట్లు తెలుస్తోంది. నెక్స్ట్ ఎవరంటూ మండలి లాబీలో విస్తృత చర్చ జరుగుతోంది.మర్రి రాజశేఖర్ రాజీనామాతో పాటు తమ రాజీనామాలను వెంటనే ఆమోదించాలని గతంలో రాజీనామా చేసిన వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీలు స్పీకర్‌ను పట్టుబట్టారు. రాజీనామాలు ఆమోదించాలంటూ బల్లి కళ్యాణ్ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, జయమంగళ వెంకటరమణ చైర్మన్ వద్ద నినాదాలు చేసారు.

## మంద కృష్ణతో విభేదాలు లేవు, ఆయన నాకంటే మోదీని ఎక్కువగా నమ్ముతున్నారు: రేవంత్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగతో తనకు ఎలాంటి విభేదాలు లేవని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తమ ఇద్దరి మధ్య సత్సంబంధాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అయితే, ఆయన తనకంటే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఎక్కువగా విశ్వసిస్తున్నారని తెలిపారు.హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం గట్టి వాదనలు వినిపించిందని అన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ కేసులో బలమైన వాదనలతో అత్యున్నత న్యాయస్థానాన్ని మెప్పించామని తెలిపారు. బీజేపీ ప్రభుత్వాలు ఉన్నచోట ఎస్సీ వర్గీకరణను అమలు చేయలేదని ఆయన విమర్శించారు.తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఎస్సీలకు న్యాయం చేయాలని బలంగా సంకల్పించానని, అందరితో సమన్వయం చేసుకుంటూ శాసనసభలో ఏకాభిప్రాయం సాధించామని ముఖ్యమంత్రి అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును వ్యతిరేకించే సాహసం ఎవరూ చేయలేదని ఆయన వ్యాఖ్యానించారు. ఎస్సీ వర్గీకరణ తీర్మానం పెట్టాలని 2014లో తెలంగాణ ఏర్పడిన తర్వాత అసెంబ్లీలో తాను చెప్పానని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కేంద్రానికి తీర్మానం పంపించాలని కోరామని ఆయన అన్నారు. తీర్మానం ప్రవేశపెడితే తనతో పాటు సండ్ర వెంకటవీరయ్య, సంపత్‌లను సభ నుండి బహిష్కరించారని ఆయన తెలిపారు. తాము పెట్టిన తీర్మానాన్ని విధిలేని పరిస్థితుల్లో అప్పట్లో సభ ఏకగ్రీవంగా ఆమోదించిందని ఆయన గుర్తు చేశారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళతామని చెప్పి ఏనాడూ తీసుకువెళ్లలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు.త్వరలో ఉద్యోగ ప్రకటనలు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. పిల్లలను కోచింగ్‌లకు సన్నద్ధం చేయాలని సూచించారు. పిల్లలను బాగా చదివించాలని, విదేశాలకు కూడా పంపించాలని ఆయన అన్నారు. ఎల్లప్పుడూ మన ఊర్లోనే, మన ఇళ్లలోనే ఉండకుండా విదేశాలకు వెళ్లాలని ఆయన సూచించారు.

## ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య కీలక ఒప్పందం..

మొదటిపేజీ తరువాయి
వ్యవసాయంలో, ఏఐ ఆధారిత సలహా వేదికలు, ఖచ్చితమైన వ్యవసాయం, వనరుల నిర్వహణ కోసం ఉపగ్రహ ఆధారిత వ్యవస్థలను ప్రవేశపెట్టనున్నారు. కాగా, గేట్స్ ఫౌండేషన్ మద్దతుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలనే తన నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు. "గేట్స్ ఫౌండేషన్‌తో మా భాగస్వామ్యం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడానికి ఉపయోగపడుతుంది. ఏఐ ఆధారిత పాలన, మానవ మూలధన అభివృద్ధి, ఆరోగ్యం, వ్యవసాయం, విద్యలో సాంకేతిక ఆవిష్కరణలను ఉపయోగించడం ద్వారా, ఈ అవగాహన ఒప్పందం ద్వారా వచ్చే ఫలితాలు మన రాష్ట్రానికి మాత్రమే కాకుండా, ఇతర ప్రాంతాలకు కూడా ఆదర్శంగా నిలుస్తాయి" అని ముఖ్యమంత్రి అన్నారు.
డేటా ఆధారిత ఆవిష్కరణ ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడానికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషిని బిల్ గేట్స్ ప్రశంసించారు. "మా భాగస్వామ్యం యొక్క సామర్థ్యం ప్రోత్సాహకరంగా ఉంది. ముఖ్యంగా బలహీన వర్గాల ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి తక్కువ ఖర్చుతో, స్థానికంగా ఉత్పత్తి చేయబడిన రోగ నిర్ధారణలు, వైద్య పరికరాలను అందించడంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ఆరోగ్యం, వ్యవసాయం, విద్య వంటి కీలక రంగాలను పరిష్కరించడానికి ఏఐ, సాంకేతిక పరిష్కారాలను ఉపయోగించడం ద్వారా, భారతదేశంలోని ఇతర ప్రాంతాలకు, ఇతర దేశాలకు కూడా ఆదర్శంగా నిలవవచ్చు" అని బిల్ గేట్స్ అన్నారు.
ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్య అధికారులు, గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

## సమస్యల వలయంలో శివరాంపురం




ప్రజాభూమి పలాస:
సిపిఎం నాయకులు బమ్మిడి ఆనందరావు వజ్రపు కొత్తూరు మండలం నగరంపల్లి పంచాయతీ పరిధిలో శివరాంపురం గ్రామం సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని సిపిఎం నాయకులు బండి ఆనందరావు అన్నారు మంగళవారం సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం ఆ గ్రామంలో పాదయాత్ర చేసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామ ప్రజలు అందరూ కూండిగల్లి వెళ్లడానికి ప్రధాన రహదారి సుమారు 750 మీటర్లు ఉన్నది దీనిని రోడ్డు రూపంలో లేకపోవడం వాహన సాధకులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ఈ విషయాన్ని గమనించిన గత పాలకులు 2018న ఆ రోడ్డు శంకుస్థాపన చేసి శిలాఫలకం వేశారు మరల 2020లో మరో ప్రభుత్వం శంకుస్థాపన చేసి మరో శిలాఫలకం వేశారు కానీ ఆ ఊరికి రోడ్డు మాత్రం ఒక్క ఇంచి కూడా వేయలేదు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఆ ఊరు మూడు విధులకు రెండు వీధులు గత సంవత్సరం నుండి కరెంటు బల్బులు వెలగక



చినుకు పడితే చిత్తడిగా ఏర్పడి ఎండ్లకు చేరుకునే పరిస్థితి దారుణంగా ఉందని సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం వద్ద ఆ గ్రామ ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేశారు అని వారన్నారు ఇంటింటికి వచ్చే కొలై కూడా చాలా బాగా లీకేజీలు ఉండటం వల్ల కొన్ని ఎండలకు నీరు చేరడం లేదని వారు అన్నారు ఈ లీకేజీలు నీరు త్రాగడం వలన అనారోగ్యాల బారిన పడుతున్నామని వారు అన్నారు ఈ గ్రామంలో భర్తలు చనిపోయి సంవత్సరాలు గడుస్తున్న విడిపించును ఎప్పటికీ మంజూరు చేయకపోవడం సూచినియమని వారు అన్నారు కరెంటు చార్జీలు గతం కంటే ఇప్పుడు ఎక్కువ వస్తుందని వారి బిల్లులు చూపించారు కరెంటు కూడా ఇప్పుడు ఆగుతుందో ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితిని ఈ బృందం దగ్గర వాళ్లు గోడు వినిపించారు పై సమస్యలు పరిష్కారం కోసం ఈ నెల 24న నగరంపల్లి సచివాలయం వద్ద ఆందోళన చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ మోహన్ రావు ఎస్ చంద్రయ్య టి భాస్కర రావులు బి అప్పన్నతో పాటు ఆ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దమ్ముంటే పట్టుకోరా ఇన్విజిలేటరు.. పట్టుకుంటే వదిలేస్తా బుక్ లెట్టు

ప్రజాభూమి పలాస:
ఎగ్జామ్స్ సెంటర్ గోడపై రాసిన స్టూడెంట్స్ ఇది నేటి యువత తీరు అంటూ నిటిజన్లు ఫైర్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమా క్రేజ్ ఇంకా తగ్గడం లేదు ఆ సినిమా డైలాగులను యువత ఇంకా వాడుతూనే ఉన్నారు దమ్ముంటే పట్టుకోరా శకావత్తు పట్టుకుంటే వదిలేస్తా సిండికేట్ అంటూ పోలీస్ ముందే తొడగొట్టే సీన్ బాగా ఫేమస్ అయిన విషయం తెలిసిందే ఈ ఈ క్రమంలోని తాజాగా ఓ ఆసక్తికర ఘటన వైరల్ అవుతుంది. టెక్కలిలో టెన్త్ క్లాస్ పరీక్షలు జరుగుతున్న వేళ ఓ ఎగ్జామ్స్ సెంటర్ గోడపై స్టూడెంట్స్ పుష్ప సినిమాలోని డైలాగులు వారి స్టైల్ లో రాసి ఇన్విజిలేటర్లకే షాక్ ఇచ్చారు




దమ్ముంటే పట్టుకోరా ఇన్వెస్లేటర్ పట్టుకుంటే వదిలేస్తా బుక్ లెట్ నీ అవ్వ తగ్గేదేలే ఆల్ ది బెస్ట్ అని రాశారు దీన్ని ఓ నెటిజన్ ఇది నేటి యువత తీరు అంటూ షేర్ చేశారు పనికిమాలిన సినిమాలను చూస్తే పిల్లలు ఇలానే తయారవుతారని పోలవరం విమర్శిస్తూ కామెంట్ పెడుతున్నారు ఇది సిగ్గు పడాల్సిన విషయం అని ఇలాంటివి జోక్ గా తీసుకోవడం సరికాదని దీన్ని చూసి నా ఇన్విజిలేటర్ మండిపడ్డారు

అక్టోబర్,




ప్రజాభూమి




# రీసర్వేలో పారదర్శకతకు పెద్ద పీట..

**- భూ లెక్కలను పక్కాగా తేల్చేందుకే రీసర్వే- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:



జిల్లాలో సమగ్ర భూ సర్వేలో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని.. అత్యంత జవాబుదారీతనంతో భూ లెక్కలను పక్కాగా తేల్చేందుకే రీసర్వే నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.

కలెక్టర్ లక్ష్మీశ బుధవారం చందర్లపాడు మండలం, ఉస్తేపల్లి గ్రామ పరిధిలో జరుగుతున్న గ్రామ సరిహద్దుల నిర్ధారణ, రెండోదశ రీసర్వే డేటా సేకరణ కార్యకలాపాలను తనిఖీ చేశారు. రైతులతో ముచ్చటించి రీసర్వేతో భవిష్యత్తులో చేకూరే ప్రయోజనాలను వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతి మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో రీసర్వే కార్యకలాపాలు ప్రస్తుతం చురుగ్గా సాగుతున్నాయని.. క్షేత్రస్థాయిలో సర్వే, రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ రీసర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫీల్డ్ గ్రౌండ్ ట్రూతింగ్ పనులతో సహా ప్రతి విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించినట్లు వెల్లడించారు. రైతులకు ఏవైనా అనుమానాలు ఉంటే వెంటనే నివృత్తి చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కచ్చితమైన రికార్డుల రూపకల్పనకు కృషిచేస్తున్నామన్నారు. గ్రామ పరిధిలో రీసర్వే కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేస్తున్నట్లు వెల్లడించారు.క్షేత్రస్థాయి తనిఖీల్లో కలెక్టర్ వెంట నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, అసిస్టెంట్ డైరెక్టర్ (సర్వే, భూ రికార్డులు)ఈ సమావేశంలో మాలమహానాడు కార్యకర్తలు, రాక్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ నిరసిస్తూ దేశవ్యాప్త ఉద్యమం

## అడ్డుకోని మాల ప్రజా ప్రతినిధులు చచ్చినట్టే

## రాక్స్ జాతీయ అధ్యక్షుడు రత్నాకర్




ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ వర్గీకరణను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని ఉధృతం చేయనున్నట్లు మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు (రాక్స్) ఆర్ఎస్ రత్నాకర్ తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై మాట్లాడకుండా మౌనంగా ఉండి పదవులను అనుభవిస్తున్న ప్రజా ప్రతినిధులు చనిపోయినట్టని కొవ్వొత్తి వెలిగించి సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం కాకినాడ అంబేద్కర్ భవన్లో ఆర్ఎస్ రత్నాకర్ విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ చేస్తున్నామంటూ చంద్రబాబు తప్పు చేస్తున్నారని ఇది దేశవ్యాప్తంగా ఎస్సీలను అనగదొక్కేందుకు కుట్రని ఇది చంద్రబాబు తెలుసుకోవాలన్నారు. ఎటువంటి సంఖ్యా కొలమానం లేకుండా ఎస్సీ సామాజిక వర్గాలను విభజించడం తగదన్నారు. ఎస్సీ కులాల మధ్య వివాదాలు రేపేందుకు కేంద్ర స్థాయిలో జరుగుతున్న కుట్రని దీన్ని తెలుగు రాష్ట్రాల సీఎంలైన చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు గ్రహించాలని సూచించారు. తక్షణమే ఎస్సీ వర్గీకరణ బిల్లును ఇద్దరు సీఎంలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఇతర ఉత్తర, దక్షిణ భారతదేశంలో ఉన్న ఎస్సీలు దీనిపై పోరాడాలని ఈ ఉద్యమాలకు మద్దతుగా నిలవాలని రత్నాకర్ కోరారు.

# లాభదాయక పంటలకు ప్రాధాన్యమివ్వాలి

**- పంట మార్పిడి విధానాన్నీ అనుసరించాలి**

**- తక్కువ వ్యయంతో అధిక దిగుబడులు సాధించాలి..**

**- రైతులు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

రైతులు ఎప్పుడూ ఒకే పంట కాకుండా లాభదాయక పంటలకు ప్రాధాన్యమివ్వాలని.. పంట మార్పిడి విధానాన్ని కూడా అనుసరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు.

బుధవారం కలెక్టర్ లక్ష్మీశ.. చందర్లపాడు మండలం, తుర్లపాడు గ్రామంలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులు ప్రస్తుతం సాగు చేస్తున్న పంటలు, తర్వాత వేసే పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం మొక్కజొన్న వేశామని.. తర్వాత మిరప వేస్తామని కొందరు రైతులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పాలీ హౌస్ వంటి వాటి ప్రయోజనాలను తెలుసుకొని.. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలను ఆర్జించే సాగు విధానాలను అవలంబించాలని, ఇందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సలహాలు, సూచనలను పాటించాలన్నారు.

కార్యక్రమంలో నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ (ఎన్ఎల్ఎం) కింద గొర్రెల యూనిట్ మంజూరైన మట్టుపల్లి స్వర్ణలతతో కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడారు. మిషన్ కింద రూ. కోటి ప్రాజెక్టులో వివిధ దశల్లో పురోగతి ఆధారంగా రూ. 50 లక్షల రాయితీ లభిస్తుందని పశు సంవర్థక శాఖ అధికారులు వివరించారు. రైతు నీటి ప్లాంటు, షెడ్‌లతో పాటు 500 గొర్రెల యూనిట్‌కు సంబంధించి 250 గొర్రెలను ఇప్పటికే సమకూర్చుకున్నట్లు తెలిపారు. గ్రామంలో మరో రెండుమూడు యూనిట్లు మంజూరయ్యేలా చొరవ చూపాలని, రైతులకూ అవగాహన కల్పించాలని కలెక్టర్.. పశు సంవర్థక అధికారులకు సూచించారు. పశువుల టీకాల కార్యక్రమం అమలుపైనా కలెక్టర్ లక్ష్మీశ చర్చించారు.

కార్యక్రమంలో జిల్లా పశు సంవర్థక అధికారి డా. ఎం.హనుమంతరావు, మండల వ్యవసాయ అధికారి జి.రమేష్, ఉద్యాన అధికారి నీలిమ, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# ఉపాధి హామితో చిన్న సన్నకారు రైతులకు ఊతం.. ఉపాధి హామి ద్వారా పండ్లు, పూల తోటల పెంపకం.

## . జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:



ఉపాధి హామి ఊతంతో చిన్న సన్నకార రైతులకు నూరు శాతం సబ్సిడి క్రింద ఉద్యాన పంటలను చేపట్టి ఆర్థిక పరిపుష్టి కల్పిస్తున్నామని జిల్లాలో ఈ ఏడాది సుమారు 1300 ఎకరాలలో పండ్లు, పూలు, మునగ తోటల పెంపకాన్ని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం ద్వారా జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామ సమీపంలో చేపట్టిన డ్రాగన్ ఫ్రూట్, నిమ్మ, తోటలను బుధవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పరిశీలించి రైతులతో ముఖాముఖి చర్చించారు.ఈ సందర్భంగా డ్రాగన్ ఫ్రూట్ సాగును చేపట్టిన కోనంగి భారతి, నిమ్మ సాగును చేపట్టిన కోనంగి తిరుపతమ్మ లు మాట్లాడుతూ తాము బలహీన వర్గానికి చెందిన రైతునని జాతీయ ఉపాధి హామి పథకం ద్వారా అరఎకరంలో డ్రాగన్ ఫ్రూట్ రెండు ఎకరాలలో నిమ్మ తోట సాగును ప్రారంభించినట్లు తెలిపారు. తోటల పెంపకానికి గుంతలు తీయడం, మొక్కల కొనుగోలు, మొక్కలు నాటడం, పాదులు తీయడం, నీరు పోయడం, ఎరువులు వేయడం దుక్కి దున్నడానికి అవసరమయ్యే పూర్తి ఖర్చులను ఉపాధి హామి పథకం ద్వారా పొందడం సంతోషంగా ఉందని కలెక్టర్‌కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సుమారు 1300 ఎకరాలలో జాతీయ ఉపాధి హామి పథకం ద్వారా పండ్లు, పూలు, మునగ తోటల సాగును చేపట్టేలా రైతులను ప్రోత్సహించడం జరిగిందన్నారు. మామిడి, జామ, నిమ్మ, సపోట, నారింజ, సీతాఫలం, డ్రాగన్ ఫ్రూట్, జీడిమామిడి, దానిమ్మ, నేరేడు, ఆపిల్‌బేర్, వంటి పండ్ల తోటలతో పాటు మునగ, పామాయిల్ వంటి మొక్కల పెంపకాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రైతులు వారికి అవసరమైన నాణ్యత గల పూలు, పండ్ల, మొక్కలు, ఎరువులను నేరుగా కొనుగోలు చేసుకునేందుకు ఖర్చును ఉపాధి హామి పథకం నిధుల ద్వారా చెల్లించడం జరుగుతుందన్నారు. మొక్కలు నాటేందుకు గుంతలు తీయడం, మొక్కలు నాటడం అనంతరం మూడు సంవత్సరాల పాటు మొక్కల పెంపకం నిర్వహణకు జాతీయ ఉపాధి హామి పని దినాలను కేటాయించడం జరుగుతుందన్నారు. చిన్న సన్నకారు రైతులకు పండ్లు, పూల తోటల పెంపకం ఆర్థికంగా ఎదగడానికి ఎంతో ఉపయోగపడుతుందని పండ్లు పూల సాగును చేసేందుకు ముందుకు వచ్చే రైతులకు ఉపాధి హామి ద్వారా సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ డా.జి. లక్ష్మీశ తెలిపారు. తోట్ల పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జాతీయ ఉపాధి హామి పథకం ప్రాజెక్టు డైరెక్టర్ ఎ. రాము, ఇన్‌చార్జ్ మండల అధికారి ఎస్.వి. నాంచారయ్య, జిల్లా ప్లాంటేషన్ మేనేజర్ కె. ఉషారాణి, సూపర్‌వైజర్లు బి.వెంకటేశ్వరరావు, ఏపివో వెంకటేశ్వర్లు, టెక్నికల్ అసిస్టెంట్ సాయి కృష్ణ, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ వంశీకృష్ణ స్థానిక రైతులు పాల్గొన్నారు.

# అడవి ఆవుల బారినుంచి రైతులకు రక్షణ కల్పిస్తాం

**- అడవి ఆవులను గోశాలకు తరలించేందుకు ఏర్పాట్లు**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



చందర్లపాడు మండలం సమీపంలోని కృష్ణానది తీరప్రాంతంలో పంట పొలాలను ధ్వంసం చేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న అడవి ఆవులను బంధించి, ప్రత్యేక గోశాలకు తరలించి అన్నదాతలను ఆదుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.చందర్లపాడు మండలం, వెలది గ్రామ సమీపంలో అడవి ఆవుల వల్ల దెబ్బతిన్న పంటలను బుధవారం కలెక్టర్ లక్ష్మీశ.. స్థానిక అధికారులతో కలిసి డ్రోన్ కెమెరాల సాయంతో అడవి ఆవుల సంచార ప్రాంతాలను, పంట పొలాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణా నది తీరప్రాంతంలోని లంక గ్రామాల్లోని అడవుల్లో అడవి ఆవులు సంచరిస్తూ రాత్రి సమయాల్లో సమీప ప్రాంతాల్లో రైతుల పంట పొలాలను, పండిన పంటను ధ్వంసం చేయడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురవుతోందన్నారు. ఈ విషయాన్ని స్థానిక శాసనసభ్యులు తంగిరాల సౌమ్య, స్థానిక అధికారులు తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. వెంటనే డ్రోన్ కెమెరాలను ఏర్పాటుచేసి అడవి ఆవులు సంచరిస్తున్న ప్రదేశాలు, ఆవుల మందల జాడలను చిత్రీకరించి, నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించామన్నారు. ఈ క్రమంలో అధికారులు అడవి ఆవుల సంచారంపై డ్రోన్ కెమెరాలతో చిత్రీకరించారని, వాటిని పరిశీలించి అడవి ఆవుల నియంత్రణకు చర్యలు తీసుకునేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామన్నారు. అడవి ఆవులను నిపుణుల సహకారంతో పట్టి బంధించి వాటికోసం ప్రత్యేక గోశాలను ఏర్పాటు చేసి, తరలించేందుకు సాధ్యాసా ధ్యాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియను త్వరలో కార్యరూపంలోకి తీసుకొచ్చి అన్నదాతల పంట పొలాలను సంరక్షించే బాధ్యతను తీసుకుంటామని ఆయన తెలిపారు.క్షేత్రస్థాయి పర్యటనలో కలెక్టర్ వెంట నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, డీఎఫ్‌వో జి.సతీష్, చందర్లపాడు తహసీల్దార్ పాల్, ఎన్ఎస్‌పీ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్టు ఛైర్మన్ కోట వీరబాబు, రైతు సంఘాల ప్రతినిధి రావూరి రమేష్, ఉన్నం నరసింహారావు, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# చేయీచేయీ కలుపుదాం..పర్యాటకులకు ఆత్మీయ ఆతిథ్యమిద్దాం..

**- సేవా రంగ వృద్ధి ఉమ్మడి లక్ష్యానికి సమష్టిగా కృషిచేద్దాం**

**- గ్రోత్ ఇంజిన్‌గా వాణిజ్యం, హొటళ్లు, రెస్టారెంట్స్ విభాగం**

**- పర్యాటకులకు మధురానుభూతి మిగిల్చేలా టూరిజం ప్యాకేజీలు**

**- స్వర్ణాంధ్ర ఏ 2047, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర దిశగా వడివడిగా అడుగులు**

**- సీసీఎల్ఏ, జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు**




ప్రజాభూమి ప్రతినిది,విజయవాడ:

రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా స్వర్ణాంధ్ర ఏ 2047, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనకు ప్రణాళిక ప్రకారం కృషిచేయడం జరుగుతోందని.. ఇందులో భాగంగా ఎన్టీఆర్ జిల్లాలో భాగస్వామ్య పక్షాల సమష్టి కృషితో ఆతిథ్య రంగంతో సహా సేవారంగ సమగ్రాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు సీసీఎల్ఏ, జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు అన్నారు.

బుధవారం విజయవాడలోని హొటల్ హయత్ ప్లేస్‌లో స్వచ్ఛతా గ్రీన్ లీఫ్ రేటింగ్ (ఎస్‌జీఎల్ఆర్), స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర, పీ4 విధానం, టూరిజం సహా సేవా రంగ అభివృద్ధిపై ఛాంబర్ ఆఫ్ కామర్స్, హొటల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రత్యేక అధికారి జయలక్ష్మి మాట్లాడుతూ పర్యాటకులకు ఎప్పటికీ గుర్తుండిపోయేలా మౌలిక వసతులతో ఆతిథ్యమివ్వాల్సిన అవసరముందన్నారు. హొటళ్లు కూడా రిసెప్షన్, చెక్ ఇన్, చెక్ అవుట్ సహా అన్ని విభాగాలనూ పర్యాటక మిత్ర విభాగాలుగా తీర్చిదిద్దుకోవాలని.. పర్యాటకంలో జిల్లాల మధ్య పోటీతత్వం, సమన్వయం కూడా అవసరమన్నారు. విజయవాడ సౌందర్యాన్ని, ఆతిథ్య ఔన్నత్యాన్ని ప్రతిబింబించేలా ట్యాగ్‌లైన్ రూపకల్పనకు కృషిచేసి.. ఇమేజ్‌ను నిలబెట్టేందుకు కృషిచేయాలన్నారు.

ఉమ్మడి లక్ష్యాల సాధనకు సమష్టి కృషి అవసరం: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర ఏ 2047, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర లక్ష్యాలపై స్పష్టమైన అవగాహన పెంపొందించుకొని, ఉమ్మడి లక్ష్యాల సాధనకు వివిధ పక్షాల భాగస్వామ్యాన్ని ప్రోది చేసేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా ఆర్థిక వ్యవస్థలో 66 శాతం సేవారంగం వాటా ఉందని.. ఇంతటి ప్రాధాన్యమున్న రంగంలోని వాణిజ్యం, హొటళ్లు, రెస్టారెంట్ల ఉప రంగంలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో 22.22 శాతం వృద్ధి లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం జరిగిందని వివరించారు. అదేవిధంగా నవ్య రాజధాని అమరావతికి గేట్‌వే అయిన విజయవాడతో పాటు ఎన్టీఆర్ జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు సమష్టి కృషి అవసరమని పేర్కొన్నారు. జిల్లాలో టెంపుల్ టూరిజంతో పాటు ఎకో, హిస్టారికల్ పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక ప్యాకేజీలు రూపొందించినట్లు తెలిపారు. యువతను గైడ్లుగా తీర్చిదిద్దేందుకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పర్యావరణ హిత స్వచ్ఛత, పారిశుద్ధ్యంలో అత్యుత్తమ ప్రమాణాలు పాటిస్తూ పర్యాటకులకు మధురానుభూతులు మిగిల్చే హొటళ్లు, లాడ్జిలు వంటివాటికి ప్రభుత్వం గ్రీన్ లీఫ్ రేటింగ్ ఇవ్వనుందని.. స్థానిక సమాజం, పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని బాధ్యతాయుత పర్యాటకంలో భాగంగా ఆతిథ్య రంగంలో సురక్షిత పారిశుద్ధ్య నిర్వహణను ప్రోత్సహించేందుకు ఈ గ్రీన్ లీఫ్ రేటింగ్ వ్యవస్థను ఆవిష్కరించినట్లు వివరించారు. హొటళ్లు, లాడ్జీలు, హోమ్‌స్టేలు, ధర్మస్థలాలు తదితర ఆతిథ్య సౌకర్యాలకు గ్రీన్ లీఫ్ రేటింగ్ ఇవ్వడం జరుగుతుందని..ఇందుకు మండల, డివిజన్, జిల్లాస్థాయి కమిటీలు ఏర్పాటైనట్లు తెలిపారు.

పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ నగరంలో రాత్రి 12 గంటల వరకు హొటళ్లను తెరచి ఉంచుకునే విధంగా ఇప్పటి నుంచి మూడు నెలలపాటు అమలు చేసి తర్వాత పరిస్థితిని విశ్లేషించి పొడిగింపుపై తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. విజయవాడ నగరం అద్భుత నగరమని,ఇక్కడకు వచ్చే పర్యాటకులకు శాంతియుత వాతావరణం, భద్రత కల్పించేందుకు పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్స్ వినియోగం వంటి అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తున్నట్లు తెలిపారు. దాదాపు 3,500 సీసీ కెమెరాలను వినియోగిస్తున్నామని.. ఇలాంటి చర్యల వల్ల క్రైమ్ డిటెక్షన్ సులభతరమవుతుందన్నారు. అసాంఘిక శక్తులపై ఉక్కు పాదం మోపేందుకు నిఘాను కట్టుదిట్టం చేసినట్లు తెలిపారు.

లి

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం మాట్లాడుతూ మూడు కాలువలు, కృష్ణా నదితో నగరం సుందర నగరంగా భాసిల్లుతోందని.. ఇంతటి విశిష్ట నగరాన్ని స్వచ్ఛతతో పాటు అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు చొరవ చూపుతున్నట్లు తెలిపారు. నగరంలోని మూడు నియోజకవర్గాల్లోనూ ఈట్ స్ట్రీట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో విజయవాడ ముందు వరుసలో ఉంటోందని ఈ ఏడాది కూడా ఉత్తమ స్థానంలో నిలిపేందుకు అందరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో ఏపీ హొటల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్ వీరాస్వామి, ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ పొట్లూరి భాస్కర్, విజయవాడ హొటల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమణ, జెడ్పీ సీఈవో కన్నమనాయుడు, జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, జిల్లా పరిశ్రమల అధికారి బి.సాంబయ్య, ఛాంబర్ ఆఫ్ కామర్స్, హొటల్స్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

# కాళ్లకూరు శ్రీ వెంకటేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ: 13,74,218 /-లు.



ప్రజా భూమి భీమవరం

కాళ్లకూరుస్వయంభూః శ్రీ వేంకటేశ్వర స్వామివారి హుండీని బుధవారం గ్రామస్తులు, భక్తులు, మహిళా మండలి సభ్యులు దేవదాయ ధర్మాదాయ శాఖ తనిఖీదారు వర్ధినీడి. వెంకటేశ్వరరావు సమక్షమున హుండి తెరిచి లెక్కించగా 58 రోజులుకు గాను రూ: 13,74,218 /-లు వచ్చినవని కార్యనిర్వహణ అధికారి ఎం.అరుణ్ కుమార్. తెలిపారు

# నకిలీ సీఎమ్ఓ కటకటాల పాల్

## ఊరకరణం జగన్నాథంని అదుపులోనికి తీసుకున్న పోలీసులు





ప్రజా భూమి ప్రతినిధి, తడికలపూడి

బెదిరింపులు, నకిలీలు సృష్టికర్త ఊరకరణం జగన్నాథరావు (జగన్)ని తడికప్పుడు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీఎంఓ స్టిక్కర్స్ వేసుకొని టోల్గేట్ వద్ద హల్చల్ చేసి, విలేకరులపైనే దౌర్జన్యం చేసిన, టోల్గేట్ సిబ్బందికి చుక్కలు చూపించి ఎట్టకేలకు కటకటాల పాలు చేశారు. ఉరకరణం జగన్నాథరావు ను అదుపులోకి తీసుకొన్న తడికలపూడి పోలీసులకు ఒకదానివంట మరొకటి కేసు నమోదు అవుతున్నాయి.సీఎంఓ స్టిక్కర్స్ పై డీఎస్పీ రవి చంద్ర ఆధ్వర్యంలో పోలీసుల ముమ్మర విచారణ చేపట్టారు.విచారణలో సీఎంఓ స్టిక్కర్ నకిలీది కావడంతో పోలీసుల అదుపులోనీ కీ జగన్ తీసుకొని విచారిస్తున్నారు. ఎవరైనా అనధికారికంగా సైరన్ , ప్రభుత్వానికి చెందిన ఇతర గుర్తింపు స్టిక్కర్లని వేసుకొని తిరిగితే ఎంతటి వారైనా సరే సహించేది లేదు అని జంగారెడ్డిగూడెం డీఎస్పీ రవిచంద్ర హెచ్చరికలు జారీ చేశారు.ఇప్పటికే పలు కేసుల్లో ఉరకరణం జగన్ నిందితుడు.కామవరపుకోటలో ఒక స్కూల్ అనుమతుల కోసం 5లక్షల రూపాయలు డిమాండ్ చేసిన జగన్ పైన కేసు నమోదు చేశారు.నగదు ఇవ్వకపోతే స్కూల్ పై ఫిర్యాదు చేసి మూసివేస్తానని బెదిరింపులకు దిగిన వైనం పైన విచారణ చేస్తున్నారు.దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు.నిందితుడు జగన్ ను అరెస్ట్ చేసి చింతలపూడి కోర్టు లో హాజరు అనంతరం రిమాండ్ కి తరలించిన పోలీసులు.

# దివి నుంచి భువికి.. సేఫ్‌గా ల్యాండయిన సునీతా విలియమ్స్..





ప్రజా భూమి, కామవరపుకోట

ఎవ్యోమనౌక మొరాయించడంతో తొమ్మిది నెలలుగా అంతరిక్షంలోనే ఉండిపోయిన సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌లు భువిపై సురక్షితంగా అడుగుపెట్టారు.. ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ నుంచి మంగళవారం తిరుగుప్రయాణం అయిన సునీతా విలియమ్స్, విల్మోర్ భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 3:27కి ఫ్లోరిడా తీరంలో సేఫ్ గా ల్యాండ్ అయ్యారు. దీంతో మండలంలో అనేక పాఠశాలలో సంబరాలు నిర్వహించారు. రావికంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రావి ఆకులు పైన సునీత విలియమ్స్ చిత్రీకరించి సంబరాలు నిర్వహించారు.ల్యాండింగ్ తర్వాత వ్యోమగాములను హ్యూస్టన్‌లోని జాన్సన్ స్పేస్ సెంటర్‌కు తరలించారు.. అక్కడ వారికి వైద్య పరీక్షలు కొనసాగుతున్నాయి.. దీర్ఘకాల అంతరిక్షయాత్ర తర్వాత వారి శారీరక స్థితిని పరిశీలిస్తారు. భూ గురుత్వాకర్షణ శక్తికి తిరిగి సర్దుబాటు అయ్యేలా నిపుణులు వారికి తోడ్పాటు అందించనున్నారు.స్పేస్ క్యాప్సూల్ నుంచి బయటికి వస్తూ సునీత నవ్వుతూ అభివాదం చేశారు. కాగా%ొ% వ్యోమనౌక సేఫ్ ల్యాండింగ్‌తో నాసా, స్పేస్-ఎక్స్‌లో సంబరాలు అంబరాన్నంటాయి.. 288రోజులపాటు విలియమ్స్, విల్మోర్ అంతరిక్షంలో ఉన్నారు. మూడో అంతరిక్ష యాత్రను సునీత విజయవంతంగా ముగించారు.. కాగా.. సునీత క్షేమంగా భూమిపైకి రావడంతో భారత్‌లోనూ సంబరాలు అంబరాన్నంటాయి.. గుజరాత్‌లో టపాసులు కాల్చి సునీత బంధువర్గం ఆనందం వ్యక్తంచేసింది.ఈ సందర్భంగా సునీతా విలియమ్స్ కు అభినందనలు తెలుపుతూ తెలుగు ఉపాధ్యాయులు బి నాగేశ్వరరావు శిక్షణలో విద్యార్థిని పి. దీవెన రావి ఆకుపై ఆమె చిత్రంను చిత్రించినది. హెచ్.యం.భీమరాజ్,కమిటీ చైర్మన్ శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.

# కిర్లంపూడి మండల బిజెపి అధ్యక్షుడిగా శరకణం రాజబాబు



ప్రజా భూమి కిర్లంపూడి,

కిర్లంపూడి మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామానికి చెందిన శరకణం రాజబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.రాజబాబు గ్రామంలో ప్రముఖ ఆర్ఎంపి వైద్యులుగా వైద్య సేవలు అందించడమే కాకుండా, భారతీయ జనతా పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటున్నారు.మండల నూతన కమిటీ అధ్యక్షుడు నియామకానికి మంగళవారం మండల కేంద్రమైన కిర్లంపూడి విజ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు,జగ్గంపేట నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కన్వీనర్ దాట్ల కృష్ణ వర్మ,జిల్లా ప్రధాన కార్యదర్శులు దాట్ల వెంకట సూర్యనారాయణ రాజు, గండి కొండలరావు,మట్టా మంగరాజు,కామినేని జయశ్రీ పలువురు బిజెపి నాయకులు సమక్షంలో అభిప్రాయ సేకరణ నిర్వహించారు.ఈ ప్రక్రియలో భాగంగా బుధవారం శరకణం రాజబాబును మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా నియమించారు.ఈ సందర్భంగా శరకణం రాజబాబు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు,జగ్గంపేట నియోజకవర్గం కన్వీనర్ దాట్ల కృష్ణ వర్మ,జిల్లా ప్రధాన కార్యదర్శి గండి కొండలరావు,పలువురు బిజెపి నాయకులు తనపై ఎంతో నమ్మకంతో భారతీయ జనతా పార్టీ కిర్లంపూడి మండల అధ్యక్షులుగా నియమించడం జరిగిందని, వారి నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా తనపై ఉంచిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ మండలంలో ప్రతి గ్రామంలోనూ భారతీయ జనతా పార్టీ బలోపేతానికి మండల బిజెపి నాయకులు సహకారంతో కృషి చేస్తానన్నారు.భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడిగా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఈ సందర్భంగా శరకణం రాజబాబు కృతజ్ఞతలు తెలియజేసారు.ఏకగ్రీవంగా ఎన్నికైన శరకణం రాజబాబును ఈ సందర్భంగా మండలంలోని పలువురు బిజెపి నాయకులు అభినందించారు.

# జిల్లాలోని అక్క ఉత్పత్తులను పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టండి

## అధికారుల నాదేశించిన కలెక్టర్ షణ్ముగన్ సగిలి



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

జిల్లాలోని ఆక్వా ఉత్పత్తులను పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.

బుధవారం తాళ్లరేవు మండలం కోరంగి గ్రామంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్వై) కింద బయో ఫ్లాగ్ యూనిట్ ద్వారా వనామి రొయ్యలను సాగు చేస్తున్న ఔత్సాహిక ఆక్వా రైతు కూడూరి ఆదినారాయణ ఆక్వాక్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జిల్లా మత్స్యశాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతు ఆదినారాయణతో మాట్లాడి బయో ఫ్లాగ్ విధానంలోని వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆక్వా పరిశ్రమను అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తుందన్నారు. జిల్లాలో సుదీర్ఘమైన సముద్రతీరం ఉండడంతో ఆక్వా పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న రైతులను ఆధునిక సాగు విధానాలపై ప్రోత్సహించేందుకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. నూతన సాగు విధానాలను సాధారణ రైతులకు కూడా అందుబాటులోకి తీసుకువస్తే ఆక్వా ఉత్పత్తులను మరింత పెంచేందుకు అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆక్వా రైతులకు కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటు జిల్లాలో ఆక్వా ఉత్పత్తిలో పెంపుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.

ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా మత్స్యశాఖ అధికారి వి. కృష్ణారావు, ఏడి ఎం. లావణ్య, ఎఫ్డీవో డా.జీ. గోపి, తాళ్ళరేవు తహసీల్దార్ త్రినాధరావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలు,తరగతుల విలీన ప్రక్రియను ఆదివాసి గిరిజన సంఘం వ్యతిరేకిస్తుంది



ప్రజాభూమి, వేలేరుపాడు

పాఠశాల తరగతుల విలీన ప్రక్రియను ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం వ్యతిరేకిస్తుందని ఏలూరు జిల్లా కార్యదర్శి ధర్ముల రమేష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ,గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు మూసివేత వైపే ప్రభుత్వం అడుగులు వేస్తుంది.ఎంతో శ్రమకోర్చి తెచ్చుకున్న బడులను సర్కారు విలీనం వైపు నడిపిస్తుందని విమర్శించారు. ఇందుకు గ్రామస్తులు అంగీకరించకపోయినా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలు 'నో 'అని చెప్పిన 'ఎస్ ' అనిపించాల్సిన భాద్యత ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులదే, అని ఆదేశించడం అంటే ,వాళ్ళు పనిచేస్తున్న పాఠశాలను వారితోనే మూసేసే పని చేపిస్తునరని హెద్దెవా చేశారు. ప్రతి గ్రామపంచాయతీకి ఒక మోడల్ ప్రైమరి స్కూల్ ఏర్పాటులో భాగంగా తక్కువ ఎన్రోల్ ఉన్న బడుల్లో విద్యార్థులను ఒక్క చోటకి చేర్చే ప్రక్రియ చేపట్టారు.ఈ క్రమంలో దూరం వెళ్తున్న విద్యార్థులకు చార్జీలు ఇస్తామని మభ్యపెడుతూన్నారని తెలిపారు. ఇప్పటికే మండలంలోని కోయిదా గ్రామంలో ఉన్న ఆశ్రమ బాలుర పాఠశాలను అక్రమంగా బయటకు తీసుకెళ్లడం ద్వారా సగానికి సగం డ్రాపౌట్స్ అయ్యారన్నారు, అలానే గుల్లవయి (రాళ్లపూడి ) గ్రామంలో ఉన్న స్కూల్ ను తీసుకెళ్లి రామవరం లో కలపడం తో విద్యార్థులు ఇబ్బందులు పడుతూ సుమారు 2 కిలోమీటర్లు ప్రతి రోజు నడిచి వెళ్లి వస్తున్నారని గుర్తు చేశారు. ఈ ప్రక్రియ చేపడితే ఉన్న ఊళ్ళో బడి పోతుంది, విద్యార్థులు డ్రాపౌట్ అయ్యే ప్రమాదం ఉంది.అందులో పనిచేసే మధ్యాహ్నం భోజన వర్కర్, స్వీపర్ పరిస్థితి ప్రశ్నర్ధకం అవుతుందని గుర్తు చేశారు.ఉపాధ్యయులపై ఒత్తిడి తెస్తున్న విద్యాశాఖ అధికారులు కూడా పునరాలోచన చేయాలనీ కోరారు.బలవంతం స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ (ఎస్ఎంఎస్) లతో తీర్మానాలు చేసి మోడల్ స్కూల్స్ తీసుకొని రావాలని, చుస్తే పెద్ద ఎత్తున గ్రామస్తులను సమీకరించి అడ్డుకుంటామని హెచ్చరించారు.

# గిరిజనుడు మడకం యాకోబును గాయపరిచిన వారిని కఠినంగా శిక్షించాలి.

## పిడిఎస్ యు మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ రామ్మోహన్ డిమాండ్.



ప్రజాభూమి,బుట్టాయగూడెం.

మండలంలోని గొల్లపూడికి గిరిజనుడు మడకం యాకోబును తీవ్రంగా కొట్టి గాయపరిచిన అటవీ శాఖ అధికారులను కఠినంగా శిక్షించాలని పిడిఎస్యు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎస్. రామ్మోహన్ డిమాండ్ చేశారు. బుట్టాయిగూడెంలో బుధవారం రామ్మోహన్ విలేకరులతో మాట్లాడుతూ పది రోజుల క్రితం దొర మామిడి పంచాయితీపంచాయితీ గుల్లపూడి గ్రామానికి చెందిన మడకం యాకోబును ఫారెస్ట్ అధికారి కార్యాలయానికి రమ్మని చెప్పి, వెళ్లిన యాకోబును గదిలో నిర్బంధించి, తీవ్రంగా హింసించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజనుడు మడకం యాకోబు పై జరిగిన దాడిని ఖండిస్తూ తన భార్య పోలీస్ కేసు పెడితే పోలీసు అధికారులు కూడా పట్టించుకోకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఫారెస్ట్ వారి చేతిలో తీవ్రంగా గాయపడ్డ మడకం యాకోబు కుటుంబం ప్రజా సంఘాలు ఆదివాసి సంఘాలు డిమాండు మేరకు చర్యలు తీసుకోకుండా తీవ్రంగా గాయపడ్డ మడక%శీ% యాకోబు ఘటనను రాజీ చేయడం కోసం ప్రముఖ రాజకీయ పెద్దలు , అధికార పార్టీ అండదంటాలతో కేసును విచారణను నీరుగార్చడం కోసం ప్రయత్నం జరుగుతుందని అట్లా జరిగితే ఆదివాసి గిరిజనుల ఆగ్రహానికి లోనవుతారని రామ్మోహన్ హెచ్చరించారు . మడకం యాకోబును కొట్టి గాయపరిచిన ఫారెస్ట్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని లేని లేనిపక్షంలో ఆదివాసి గిరిజన ప్రజానీకం పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని రామ్మోహన్ అన్నారు. మడకం యాకోబును కొట్టి గాయపరిచిన అధికారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి. హత్య యత్నం కేసును నమోదు చేయాలి, ఆదివాసి గిరిజన ప్రజలపై దాడులను అరికట్టాలి, అని రామ్మోహన్ డిమాండ్ చేశారు

# డోక్రా సంఘాల వివోఏ లను ప్రభుత్వం ఆదుకోవాలి

## మృతిచెందిన కుటుంబాలకు 5 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి సిఐటియు రాష్ట్ర నాయకురాలు - సుభాషిని

ప్రజాభూమి, జీలుగుమిల్లి

డోక్రా సంఘాలలో పనిచేస్తున్న వివో ఏ లను ప్రభుత్వ ఆదుకోవాలంటూ, మృతి చెందిన కుటుంబాలకు ఐదు లక్షల ఎక్స్గ్రేషన్ ఇవ్వాలని సిఐటియు రాష్ట్ర నాయకురాలు ఎస్.కె సుభాషిని డిమాండ్ చేశారు. ఇటీవల ములుగులంపల్లి గ్రామంలో మరణించిన కామ్రేడ్ శ్యామల కుమారి కుటుంబాన్ని ఆమె పరామర్శించారు.మండల సిఐటియు నాయకులు కొండలరావు , ములగలంపల్లి బిల్డింగ్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ మస్తాన్ పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా శ్యామల కుమారి పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. శ్యామల కుమారి ఆమెకు ఎన్ని పనులు ఉన్నా ఆరోగ్యం బాగుండలేకపోయినా ఎక్కడ సిఐటియు మీటింగు పెట్టిన ,ధర్నాలు చేసిన సరే తప్పకుండా హాజరయ్యే వారిని సిఐటియు యూనియన్ అంటే ఆమెకు ఎంతో అభిమానం అని ప్రతి ఒక్కరు కూడా ఆమెలా యూనియన్ తరపున కమిట్మెంట్ గా పనిచేయాలని తెలిపారు. వివో ఏ గా పనిచేస్తూ అకాల మరణం పొందినటువంటి వారికి ప్రభుత్వం తరపున ఎటువంటి ఆర్థిక సహాయం అందించకపోవడం చాలా దుర దృష్టకరమని చనిపోయినటువంటి వివోఏలకు ప్రభుత్వం తరఫున కనీసం 5,00,000/రూపాయలు ఆర్థిక సహాయం అందించేలా ఇన్సూరెన్స్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే మండలం లోని వివో ఏ లు తలో కొంత చేసినటువంటి 11,400/ ఆర్థిక సహాయం ఆమె కుమారునికి అందజేశారు. కార్యక్రమంలో స్థానిక వివోఏ ఊడ వెంకటరమణ గ్రామ సంఘాల నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామ నవమి ప్రచార ఫ్లెక్సీ ఆవిష్కరించిన ఐటీడీఏ పీఓ

- నవమి ఏర్పాట్ల పై పీవో తో చర్చించిన నాయకులు.
- ఈ ఆలయాన్ని ఒక ఐలాండ్ ( ద్వీప) దేవాలయం తరహాలో అభివృద్ధి చేయాలని ప్రాజెక్టు ఆఫీసర్ ని కోరిన నాయకులు.
- ఐలాండ్ టెంపుల్ గా అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్న పీవో.



ప్రజాభూమి, వి.ఆర్.పురం


రెండవ భద్రాద్రి గా పేరు గాంచిన అల్లూరి సీతా రామ రాజు జిల్లా, వీఆర్ పురం మండలము, శ్రీ రామగిరి గ్రామంలో గల అతి పురాతన స్వయంభూ శ్రీ సుందర సీతారామచంద్ర స్వామి వారి దేవాలయం నందు జరుగు 2025 సంవత్సర శ్రీ రామ నవమి ఉత్సవాలు సందర్భంగా ప్రచార ఫ్లెక్సీ నీ చింతూరు ఐటీడీఏ పీఓ అపూర్వ భరత్ తన ఛాంబర్ వద్ద బుధవారం ప్రారంభించారు. శ్రీరామ నవమి సందర్భంగా మండలానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు పీవో నీ కలిసి శ్రీ రామ నవమి చేయవలసిన ఏర్పాట్ల గురించి చర్చించారు. శ్రీ రామగిరి గ్రామం పోలవరం ప్రాజెక్ట్ ముంపునకు గురి అయ్యి శ్రీ సుందర సీతా రామ చంద్ర స్వామి వారి దేవాలయం శ్రీరామ గిరి కొండ పై ద్వీప దేవాలయం లాగ మిగులుతుంది కావున ఈ ఆలయాన్ని ఒక ఐలాండ్ ( ద్వీప) దేవాలయం తరహా లో అభివృద్ధి చేయమని శ్రీ ప్రాజెక్టు ఆఫీసర్ ని కోరారు. దీనికి ఆయన సానుకూలం గా స్పందించి ఈ దేవాలయాన్ని ఐలాండ్ టెంపుల్ గా అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటాము అని పేర్కొన్నారు. శ్రీరామ నవమి కి విచ్చేయు భక్తుల సౌకర్యార్థం వివిధ శాఖలకు ఆదేశాలు ఇస్తామని పేర్కొన్నారు. తదుపరి శ్రీ ప్రోజెక్టు ఆఫీసర్ శ్రీ రామ నవమి ఫ్లెక్సీ ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో వీఆర్ పురం మండలము టీడీపీ మండల ప్రెసిడెంట్ ఆచంట శ్రీనివాస్, ఆలయ అర్చకులు సౌమిత్రి పురుషోత్తమాచర్యులు, చైర్మన్ పెందుర్తి సుదర్శన్, శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్, వైస్ ప్రెసిడెంట్ జి లక్ష్మ ణ రావు, మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సవలం రాజేంద్ర ప్రసాద్, జన సేనా మండల కార్యదర్శి బాగుల అంజన్ రావు, సిపిఎం నాయకులూ పోడియం శ్రీరామమూర్తి, రామవరం ఉప సర్పంచ్ ఆకొజు భాగ్యలక్ష్మి, నాళ్లరపు సత్యనారయణ (గొమ్మూ), గ్రామస్తులు, విలీన మండలాల ఎండోమెంట్స్ డిపార్టుమెంటు మండల ఎండోమెంట్స్ ఆఫీసరు జె సాయిబాబు, గండి పోశమ్మ అమ్మవారి దేవస్థానం పూజారి ( ఆసాది) సోదే వెంకన్న దొర, దేవ దాయ ధర్మ దాయ శాఖ గ్రేడ్ 1 ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు జి వి లక్ష్మీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ జరగకుండా పోలీసులు అడ్డుకట్ట

## రెండు పిస్టళ్లు, 17 బుల్లెట్లు స్వాధీనం

## నిందితున్ని అరెస్ట్ చేసిన పోలీస్

## కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవన్ వెల్లడి



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ఒకేసారి జీవితంలో ఏదో ఒక దొంగతనం చేసి స్థిరపడిపోవాలనే దురాలోచనకు కాకినాడ పోలీసులు అడ్డుకట్ట వేశారు. బ్యాంక్ లేదా ఏటీఎంలను దోచేద్దాం అనుకున్న ఒక పాత నేరస్తుడిని కాకినాడ పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. దీనికి సంబంధించి విషయాలను బుధవారం కాకినాడ జిల్లా పోలీసు అధికారి జి బిందు మాధవ్ సర్పవరం పోలీస్ స్టేషన్లో కేసుకు సంబంధించి విషయాలను విలేకరులకు అందించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విశాఖపట్నంకు చెందిన చిటికెల నాగేశ్వరరావు గతంలో చైతన్య గోదావరి బ్యాంక్లో ఉద్యోగం చేసేవాడని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పనిచేసేటప్పుడు ఆన్లైన్ బెట్టింగ్ ఇతర వ్యసనాలకు అలవాటుపడి సుమారు 900 గ్రాముల బంగారాన్ని వాడుకుని అధికార దుర్వినియోగం చేశాడని చెప్పారు. దాంతో అతని బ్యాంక్ అధికారులు సస్పెండ్ చేశారని చెప్పారు. ఈ క్రమంలో అతనికి ఉన్న చెడు వ్యసనాలు కారణంగా అతను గతంలో పనిచేసిన ఏలేశ్వరంలోని చైతన్య గోదావరి బ్యాంక్ ఏటిఎం నుండి దొంగతనంగా పాస్ కోడ్ ఉపయోగించి రెండు లక్షల 30వేల రూపాయలు దొంగతనంతో పాటు ఒక సారి మెడలో గొలుసు దొంగలించడం, నాలుగు సార్లు రాత్రి నేరాలు చేయడం, ఒక మోటార్ సైకిల్ దొంగతనం చేసినట్లు ఎస్పీ చెప్పారు. చిటికెల నాగేశ్వరరావుపై ఐదు ప్రాంతాల పోలీస్ స్టేషన్లో కేసులు నమోదైనట్లు చెప్పారు. ఒకేసారి జీవితంలో స్థిర పడిపోదామనే ఉద్దేశంతో యూట్యూబ్ ద్వారా తెలుసుకొని బీహార్లోని ముంగర్ ఏరియాకి వెళ్లి రెండు పిస్టళ్ళు (తుపాకులు), 17 బుల్లెట్లను కొనుగోలు చేశారన్నారు. ఈ క్రమంలో దోపిడీ చేసేందుకు ప్రయత్నం చేస్తూ విశాఖపట్నం సిటీ, రూరల్ ప్రాంతాలతో పాటు నర్సీపట్నం, ఆంధ్ర-తమిళనాడు బోర్డర్ల వద్ద రెక్కీలు నిర్వహించాడని చెప్పారు. ఈ క్రమంలో తమకు వచ్చిన సమాచారం మేరకు కాకినాడ జిల్లా గొల్లప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలో అతనిని అరెస్టు చేసి నేరస్తుడి నుండి బీహార్లో కొనుగోలు చేసిన రెండు పిస్టళ్ళను,17 బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ తెలిపారు.

ఈ సమావేశంలో కాకినాడ ఎస్టిపిఓ మనీష్ దేవరాజ్ పాటిల్, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డిఎస్ చైతన్యకృష్ణ, ఎస్సైలు మురళీమోహన్, రవీంద్రనాథ్ బాబు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాభూమి
కాకినాడ

## ఘనంగా ముగిసిన ఆదిత్య ప్రో కార్టింగ్ ఎండురన్స్ ఛాంపియన్ షిప్ పోటీలు

### 2025ఓవర్ అల్ ఛాంపియన్ రఘు ఇంజనీరింగ్ కళాశాల విశాఖపట్నం - రన్నరప్ ఎస్.ఆర్.కె.ఆర్. భీమవరం



ప్రజాభూమి గండేపల్లి.

ఆదిత్య విశ్వవిద్యాలయం లో ఆదిత్య ప్రో కార్టింగ్ ఎండురన్స్ "ఛాంపియన్ షిప్ 2025 సీజన్-5" పోటీలు విజయవంతంగా ముగిశాయి అని ఆదిత్య విశ్వవిద్యాలయం ప్రో -ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలియజేశారు. మన రాష్ట్రంలో గల ఇంజనీరింగ్ కళాశాలల నుండి మరియు తమిళనాడు రాష్ట్రం నుంచి కూడా ఈ ఛాంపియన్ షిప్ పోటీల్లో 13 టీమ్ లు పాల్గొన్నారు. 19.03.2025న ఎండురన్స్ పోటీలకు ముఖ్య అతిధిగా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ హెడ్ అఫ్ అడ్వాన్స్ ఇంజనీరింగ్ గ్రూప్ డాక్టర్ గంగా రెడ్డి హాజరై పోటీలను జండా ఊపి ప్రారంభించారు. మధ్యాహ్నం 2-30 నుంచి 3-30 వరకు హెూరాహెూరీగా సాగిన ఎండురన్స్ పోటీలలో ఓవరాల్ ఛాంపియన్ షిప్ విజేతల్ని డిప్యూటీ ప్రో-ఛాన్సలర్డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఈ పోటీలో మొదటి బహుమతి గా రఘు ఇంజనీరింగ్ కాలేజ్, విశాఖపట్నం, రన్నర్ అప్ గా ఎస్.ఆర్.కె.ఆర్ భీమవరం వారు గెలుపొందారు . ఓవరాల్ ఛాంపియన్ షిప్ విన్నర్ కి 75 ,000 రూపాయలు రన్నర్ కి 50,000 నగదు, ఎండురన్స్ విన్నర్ కి 50 ,000 రూపాయలు రన్నర్ కి 25,000 నగదు బహుమతి గా అందించారు.. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎం బి.శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ అకడమిక్స్ డాక్టర్ యస్ .రమాశ్రీ, రిజిస్ట్రార్ డాక్టర్ జి.సురేష్, వివిధ విభాగాల డీన్ లు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ,ఎస్ డి వి వి .యస్ .భీమేశ్వర రెడ్డి మరియు ఇతర విభాగాధిపతులు ,కోఆర్డినేటర్స్ .కే .నాగ సురేష్, అడ్డూరి సీతారామమూర్తి , ప్రాజెక్ట్ అసోసియేట్ ఎం .శంకర్ సాయి రామ్ మరియు అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## 72 కొత్త జంటలకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ పెళ్ళికానుక రూ.14 లక్షల 40,000

### అందజేసిన జ్యోతుల నవీన్



ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గం నిరుపేద ఆడబిడ్డ పెళ్లి చేసుకుంటే 20,000 రూపాయలు పెళ్ళికానుక జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అందిస్తానని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ గత ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారు. జగ్గంపేట నియోజకవర్గంలో209 ఆడబిడ్డ పెళ్లిళ్లకు41,80,000 ఇప్పటివరకు అందించారు. గత నెల రోజులుగా 72 వివాహాలు జరిపించగా వారందరికీ బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతన వధూవరులందరికీ 20 వేల రూపాయలు చొప్పున 14 లక్షల 40,000 అందించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ నియోజవర్గంలో ప్రతి ఆడబిడ్డ నా కుటుంబ సభ్యురాలుగా భావించి జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా 20,000 పెళ్ళికాను అందిస్తున్నామని ఈ పెళ్లి కానుక అందుకోవడానికి ఒక్కటే అర్హతని మా నియోజకవర్గంలో ఆధార్ కార్డు కలిగి ఉండి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తి అయి ఉండాలని పెళ్లికి పది రోజుల ముందు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని నవీన్ అన్నారు. ఎస్వీఎస్ అప్పలరాజు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండ బాబు, మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, చదరం చంటిబాబు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, అడబాల వెంకటేశ్వరరావు, పాఠం శెట్టి రవి, బొల్లం రెడ్డి రామకృష్ణ, పాఠం శెట్టి మురళీకృష్ణ, పోతబత్తుల శ్రీను, బో దిరెడ్ల సుబ్బారావు, శి లామంతుల వీరబాబు, పి, వెంకటేశ్వరరావు, కొండ్రు అప్పలరాజు, మండపాక వెంకటేశ్వరరావు, సుంకర సీతారామయ్య, వెన్న వీరబాబు, కాకిలేటి రాయుడు, పొనగంటి బాబ్జి, గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## సీఎం ఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులను చేసిన వర్మ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో బుధవారం మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ పిఠాపురం టౌన్ కి చెందినా అయితే రాంబాబు కుటుంబ సభ్యులకు, కోన సత్యవతి అను వారికీ ,CMRF చెక్కులను అందజేయడం చేసారు. మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యకర్తలకు కష్టాల్లో, వాల కుటుంబాలకు అండగా ఉంటానని మాట ఇవ్వడం జరిగింది. మాట ప్రకారం ఆసుపత్రి ఖర్చులు నిమిత్తం తన వంతు సహాయంగా కోన సత్యవతి అను వారికీ 1,55,302 రూ.లు, అయితే రాంబాబు మాజీ కౌన్సిలర్, అనారోగ్యం కారణంగా మరణించారు, వారి కుటుంబ సభ్యులకు 99 వేల 535 రూ.లు చెక్కును విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుప్రోలు శ్రీను, నల్లా శ్రీను, మసకపల్లి రాజా, వియ్యపు రామనరాజు, మూర్తి. తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం తీసుకొచ్చిన క్లస్టర్ విధానం స్వాగతిస్తున్నాం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం లో రాష్ట్ర ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన రెండు సచివాలయాలను కలిపి ఒక క్లస్టర్ చేసే విధానాన్ని స్వాగతిస్తున్నామని వీఆర్వో సంఘం కాకినాడ జిల్లా అధ్యక్షుడు ఎండి ఖాదర్ వలి అన్నారు. బుధవారం కాకినాడలో డీఆర్వో రామారావును కలిసి మద్దతు తెలుపుతూ లేఖ అందజేశారు. ఈ సందర్భంగా ఖాదర్ వలి మాట్లాడుతూ ప్రజలకు మేలుకోరుతూ, మానవ వనరులు ఉపయోగించుకోవాలి అనే ఉద్దేశం తో స్వర్ణ ఆంధ్ర 2047 లో భాగం గా రెండు సచివాలయల లకు ఒక వీఆర్వో అనే పద్దతి ను ప్రభుత్వం తీసుకొని వచ్చింది అన్నారు. ఉదాహరణ కు 2019 లో కాకినాడ పట్టణానికి 6 గురు వీఆర్వో లు ఉండే వారని అప్పట్లో 20 మంది అవసరం అనుకునే వారాని కానీ గత ప్రభుత్వం అసమర్థ విధానాల వల్ల కాకినాడ పట్టణ వీఆర్వో క్యాడర్ స్ట్రెంత్ 110 చేరుకుందని దిని వల్ల మానవ వనరులు వృధా చేయడమే అని 20 మంది వీఆర్వో లు అవసరం అయినా చోట 110 మంది వీఆర్వో లు పెట్టడం అనవసరం అన్నారు. ప్రభుత్వం సరి చేస్తూ క్లస్టర్ విధానాన్ని తీసుకుని వచ్చి, మిగిలిన వీఆర్వో లను వివిధ శాఖ లలో పంపే ప్రయత్నం చేయడం మంచి విషయం అని అన్నారు. ఎపి వీఆర్వో సంఘం అధ్యక్షులు రవీంద్ర రాజు కూటమి ప్రభుత్వం తీసుకున్న క్లస్టర్ విధానాన్ని వ్యతికించడం సరైన పద్ధతి కాదని, ఇప్పటికైనా ఆయన పద్దతి మార్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు పద్మనాభం, దుర్గాప్రసాద్, రామకృష్ణ రెడ్డి, చంద్రబాబు, ఏడుకొండలు, ఫాజిల్ అబ్బాస్ ఉన్నారు.

## 21న పిఠాపురం కు సిపిఐ రాష్ట్ర నేత కే రామకృష్ణ రాక

**కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలోపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు సిపిఐ పోరాటం ఆగదు**

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు**

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం




గ్రామీణ ప్రాంతాల అర్హులైన పేదలకు మూడు సెంట్లు భూమి దక్కేవరకు సిపిఐ పోరాటం ఆగదని అందులో భాగంగా ఈనెల 21 సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ పిఠాపురం నియోజకవర్గం ఉప్పాడ కొత్తపల్లి ఎమ్మార్వో ఆఫీస్ వద్ద జరిగే ధర్నాకు వస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు తెలిపారు బుధవారం ఉదయం స్థానిక సూర్యరాయ గ్రంథాలయంలో విలేకరుల సమావేశం జరిగింది మధు మాట్లాడుతూ యు కొత్తపల్లి మండలం కొమరగిరి పేజ్ టూ లో 72 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని దీనిని కొంతమంది భూకబ్జాదారులు 31 ఎకరాలను అక్రమంగా సాగు చేస్తున్నారని మరో 41 ఎకరాలు కబ్జా చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన విమర్శించారు . ఈ ప్రభుత్వ భూములను కాపాడవలసిన రెవిన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు ఉప్పాడ కొత్తపల్లి మండలంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజల వద్ద నుండి అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాల దరఖాస్తులు వ్రాసామని వారందరూ దరఖాస్తు తీసుకుని ఈ నెల 21 న శుక్రవారం ఉదయం 10 గంటలకు కొమరగిరి జంక్షన్ కు చేరుకోవాలని అక్కడి నుండి ర్యాలీగా యు కొత్తపల్లి ఎమ్మార్వో ఆఫీస్ కు చేరుకుంటామని అక్కడ దరఖాస్తులు ఎమ్మార్వో కు ఇస్తామని మధు తెలిపారు ఈ ఆందోళన కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి కోటేశ్వరరావు హాజరవుతున్నారని ఆయన తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వం అ భూమిలో పేదలందరికీ మూడు సెంట్లు భూమి తక్షణమే ఇచ్చి ఐదు లక్షల రూపాయల రుణ సాయంతో ఇల్లు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కే బాడకొండ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి శాఖ రామకృష్ణ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కేశవరపు అప్పలరాజు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ ఏ భవాని పాల్గొన్నారు

## చేబ్రోలు ఆదర్శ ఇంజనీరింగ్ కాలేజీలో పాలిటెక్నిక్ విద్యార్థులు ఫేర్వెల్ డే :బుర్ర అను బాబు

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలోని ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాల నందు పాలిటెక్నిక్ విద్యార్థులు బుధవారం ఫేర్వెల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బుర్రా అనుబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన జీవితం మన చేతిలోనే ఉందని తెలియ జేస్తూ విద్యార్థుల అందరూ కూడా ఉన్నత స్థితికి ఎదగాలని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళికబద్ధంగా విద్యా బుద్ధులు అలవర్చుకొని భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని సూచించారు. అనంతరం కళాశాల పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ వైవిఎన్ రాజశేఖర్ మాట్లాడుతూ.. పెరుగుతున్న పోటీ ప్రపంచంలో విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోకుండా లక్ష్యం వైపే గురి ఉంచి దాని సాధన కోసం కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ బుర్రా అఖిలేష్, బీటెక్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శ్రీనివాసరావు,అధ్యాపక బృందం మరియు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## పిఠాపురంలో చేయూత నిత్యాన్నదానం ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో గవర్నమెంట్ హాస్పిటల్ లో బుధవారం ఉదయం ఆంధ్రుల అన్నపూర్ణ శ్రీమతి డొక్కా సీతమ్మ ఆశీస్సులతో ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో పిఠాపురం పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో నిత్య అన్నదానం కార్యక్రమం మొదలు పెట్టడం చాలా సంతోషం అని కౌడా చైర్మన్, కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ తుమ్మల రామస్వామి అన్నారు. బుధవారం పిఠాపురం పట్టణం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గర్భిణీ స్త్రీలకు, రోగి సహాయకులకు నిత్య అన్నదానం కార్యక్రమాన్నీ ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ పేరబత్తుల రాజశేఖర్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల రామ స్వామి మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చాలని ఎంతో మందికి అన్నం పెట్టిన ఆంధ్ర అన్నపూర్ణ శ్రీమతి డొక్కా సీతమ్మ గారి స్ఫూర్తితో ఇలాంటి కార్యక్రమాన్నీ పిఠాపురంలో మొదలుపెట్టి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచిన చేయూత సంస్థ ఫౌండర్ మొండి రవికుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్సీపేరబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ గా నా తొలి కార్యక్రమం ఇంత మంచి కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందం ఉంది అని, చేయూత సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు అన్ని ఏంతో మందికి సహాయం అందిస్తున్నాయి అని సంస్థ కి ఏ విధమైన సహాయ, సహకారాలు కావాల్సిన ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా అని తెలిపారు, ఆసుపత్రి సూపరిండెంట్ పి.సుజాత మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాన్ని మా ఆసుపత్రిలో ఏర్పాటు చేసి ఎంతోమందికి సహాయం చేస్తున్నారని తెలియచేసారు సహకరించిన జిల్లా వైద్య అధికారిణికి, జిల్లా కలెక్టర్ కీ ధన్యవాదములు తెలియచేశారు,



వారితో పాటు డాక్టర్ల బృందం,ఆసుపత్రి కమిటీ మెంబర్లు బొజ్జా కుమార్ , వేనుం సురేష్ పిఠాపురం పట్టణ జనసేన, టీడీపి నాయకులు అభిమానులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,చేయూత స్వచ్ఛంద సంస్థ సెక్రటరీ అలీమ్ సభ్యులు చింతా పవన్ కళ్యాణ్ , ఆస్పత్రి సిబ్బంది,cbr విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు, నాయకులకు పుర ప్రజలకు, పాత్రికేయ మిత్రులకు పిఠాపురం చేయుత టీం సభ్యులు నీలం దయా సాగర్ , సుంకర అనిల్ , కట్టా నాగేశ్వర రావు సియాదుల శ్రీమన్ నారాయణ (కార్యక్రమ వ్యాఖ్యాత), కాకి రాంబాబు ధన్యవాదములు తెలియచేశారు.

ఈ చేయూత నిత్యాన్నదాన కార్యక్రమానికి విరాళాలు ఇచ్చే దాతలు 8639727476 కీ సంప్రదించవచ్చు అని తెలియచేశారు.

## బయోమెట్రిక్ అదండీ కేషన్ ప్రత్యేకతను పూర్తి కావాలి: ఎంపీడీవో నాతి బుజ్జి.

ప్రజాభూమి గండేపల్లి.



గండేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో పరిషత్ అధికారులకు ఎంపీడీవో నాతి బుజ్జి పలు సూచనలు ఇచ్చారు. సచివాలయ వ్యవస్థ ద్వారా వివిధ పథకములకు సంబందించి మరియు పింఛన్లు పంపిణీ లో లబ్ధిదారుల బయోమెట్రిక్ అధంటికేషన్ త్వరితగతిని పూర్తి కావాలని, 143 మంత్ర ఎల్ వన్ బయోమెట్రిక డివైజ్ లను గ్రామ వార్డు సచివాలయ శాఖ ద్వారా గండేపల్లి మండలమునకు కేటాయించుట జరిగినది. ఈ డివైజ్ లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాతి బుజ్జి పరిశీలన చేసి పంచాయతీ కార్యదర్శులకు అందించారు. మంత్ర ఎల్ వన్ బయోమెట్రిక్ డివైజ్ లను పంపిణీ చేసి డివైజ్స్ ను వివిధ పథకాలకు వివిధ రకాల సర్వేలకు ఉపయోగించవలసినదిగా పంచాయతీ కార్యదర్శులు మరియు గ్రామ సచివాలయ సిబ్బందికి సూచనలు జారీ చేయుట జరిగినది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల గ్రామ పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## వసంత్ ఆధ్వర్యంలో మురారిలో వైద్య శిబిరం

ప్రజా భూమి గండేపల్లి.

గండేపల్లి మండలం మురారి గ్రామములో జిఎస్ఎల్ దంత వైద్యశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ , ఉచిత దంత మరియు కంటి మెగా వైద్య శిబిరం గ్రామ ఉప సర్పంచ్ వసంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ సెక్రటరీ శిరీష పాల్గొన్నారు. ఈ క్యాంపు లో 265 మందికి పంటి పరీక్షలు మరియు210 మందికి కంటి పరీక్షలు చేశారు. ఈ శిబిరంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ కోఆర్డినేటర్ డాక్టర్ హరికృష్ణ రాజు , డాక్టర్ కృష్ణ సాహి ఉన్నారు. మురారి గ్రామంలో గత వారం రోజులుగా జరుగుచున్న ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ నేటితో ముగిసినది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు నాయకులు పాల్గొన్నారు.





## కూటమి ప్రభుత్వంలో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం

### మురారి గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్.

ప్రజా భూమి గండేపల్లి.

కూటమి ప్రభుత్వం ఏర్పడి సుమారు 10 నెలలు గడుస్తుందని అయితే ఈ ప్రభుత్వంలో మన గ్రామానికి కావాల్సిన అభివృద్ధి పనులు విషయంపై గ్రామ నాయకులతో గ్రామ సభ వసంత్ ఏర్పాటు చేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,గ్రామ ప్రజలందరూ కలసి గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన యువ నాయకులు జాస్తి వసంత్ మాట్లాడుతూ రేపు రాబోయే కాలంలో మన ప్రియతమ నాయకుడు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గారి సహాయ సహకారాలతో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ గారి ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సమక్షంలో మరెన్ని అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను చేస్తామని తెలియజేశారు.. అలాగే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్ని వంద శాతం అమలు చేసే విధంగా పని చేస్తానని దానికి అందరి సహాయ సహకరములు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు టిడిపి నాయకులు అభిమానులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ధర్మవరం లో ముద్రగడ గిరిబాబు పర్యటన




ప్రజా భూమి ప్రతినిధి ప్రతిపాడు

ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన సాంస్కృతిక కళాకారుడు దొడ్డిపట్ల సోమన్న దొర ఇటీవల కాలంలో హార్ట్ కు స్టంట్ వేయించుకోవడంతో వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడగిరి బాబు పరామర్శించి యోగక్షేమాలు అడిగితెలుసుకొని త్వరగా కోలుకోవాలని భగవంతున్ని ప్రార్థించారు. గ్రామంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు నాకు సహకరించాలని పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కష్టపడి పని చేద్దాం అని గిరిబాబు అన్నారు.

# మండలంలో నీటి సమస్య కలపకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి

## నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్.

ప్రజా భూమి,లేపాక్షి



లేపాక్షి మండల పరిధిలో ఏ గ్రామంలో కూడా తాగునీటి సమస్య రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని హిందూపురం నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్ శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. లేపాక్షి వెలుగు కార్యాలయంలో మండల టిడిపి కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో గ్రీవెన్స్ డే జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఎండాకాలం ప్రారంభం అవుతుందని గ్రామాల్లో నీటి సమస్య రాకుండా సర్పంచులతో కార్యదర్శులు సమన్వయ పరచుకొని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండల పరిషత్ నిధులు కేవలం నీటి సమస్య పరిష్కారానికి మాత్రమే వినియోగించాలని ఎంపీడీవో నరసిం హమూర్తికి, కార్యదర్శులకు వివరించారు. అదేవిధంగా హంద్రీనీవా కాలువ నీరు మండలంలోని చెరువులన్నింటికీ సమానంగా వచ్చే విధంగా అధికారులు, నాయకులతో సమన్వయ పరుచుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కన్వీనర్ జయప్ప ప్రతి చెరువుకు ఐదు రోజులపాటు హంద్రీనీవా కాలువ నీటిని వదిలే విధంగా సూచించాలని కోరారు. దీంతో శ్రీనివాసరావు మాట్లాడుతూ, హంద్రీనీవా కాలువ నీటిని ప్రతి చెరువుకు ఐదు రోజుల పాటు వదిలే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రెండో విడతలో కూడా చెరువులకు నీటిని వదిలేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆనంద్ కుమార్, సిరివరం కిష్టప్ప, రామాంజనమ్మ, మారుతి ప్రసాద్, సూర్య ప్రకాష్, అశ్వత్థ నారాయణ, చంద్రశేఖర్ గౌడ్, బయన్నపల్లి రవి, నారాయణ, నరసింహమూర్తి, సర్పంచ్ సిద్ధార్థ, ఎంపీటీసీ గంగాధర్ లతోపాటు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముస్లిం కుటుంబాలకు కూరగాయల పంపిణీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని బుధవారం ముస్లిం కుటుంబాలకు కూర గాయలను పంపిణీ చేశారు. అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ సొంత నిధులతో లోక్ అదాలత్ ఆధ్వర్యంలో కూరగాయలను పంపిణీ చేశారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం కుటుంబాలు కఠోర ఉపవాసాల నేపథ్యంలో తమ వంతు సహకారంగా పేదలకు కూరగాయలు అందించడం పట్ల సీనియర్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. 60 కుటుంబాలకు వివిధ రకాల కూరగాయలను వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ న్యాయవాది సుదర్శన్, సీనియర్ న్యాయవాదులు కళావతి, సంతోషికుమారి, మురళి, లోక్ అదాలత్ సిబ్బంది శారద, శివ, వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి దారుణ హత్య-పోలీసుల అదుపులో నిందితుడు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రూరల్ మండలం మలుగూరు చెరువు కట్ట కింద ఓ వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన బుధవారం వెలుగు చూసింది. వివరాల మేరకు దారుణ హత్యకు గురైన వ్యక్తి పట్టణంలోని కోట ప్రాంతానికి చెందిన సద్దాం (25) గా పోలీసులు నిర్ధారించారు. సద్దాం ను మంగళవారం అర్ధరాత్రి ద్విచక్ర వాహనంలో తీసుకువెళ్లి కొడవలితో అతి దారుణంగా నరికి చంపినట్లు పోలీసుల విచారణలో తేలినట్లు సమాచారం. ఈ హత్యకు వివాహేతర సంబంధమే కారణమని పోలీసులు భావిస్తున్నారు. అనుమానంతో పట్టణంలోని శాంతి నగర్ కు చెందిన షేక్ మహమ్మద్ షఫీ ని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ సంఘటనపై అప్ గ్రేడ్ స్టేషన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# బ్రాహ్మణ సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నాగేశ్వరరావు


ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఉపాధ్యక్షుడిగా హిందూపురానికి చెందిన కొటిపి నాగేశ్వరరావు నియమితుల య్యారు. అనంతపురం జిల్లా కసాపురంలో మార్చి 16న రాష్ట్రస్థాయి సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2025=27 సంవత్సరానికి గాను రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా నాగేశ్వరరావును నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు సతీష్ శర్మ, ప్రధాన కార్యదర్శి మనోహర్ రావు నుంచి ఉత్తర్వులు ఆయనకు బుధవారం అందాయి.రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నాగేశ్వరరావు నియమితులు కావడం పట్ల హిందూపురం బ్రాహ్మణ ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలోని రైల్వే రోడ్డులో ఇంపాలా స్వీట్ స్టాల్ ఎదురుగా ప్రధాన రహదారిలో బుధవారం ఓ వ్యక్తికి గుర్తు తెలియని వాహ నం ఢీ కొనడంతో ఆ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. గాయాలతో పడి ఉన్న వ్యక్తిని గమనించిన వాహన చోదకులు, దుకాణదారులు వెంటనే ప్రభుత్వ అసుపత్రికి తరలించి వైద్య సేవలను అందించారు.

# ఘనంగా ఆర్.ఎస్.పీ. ఆవిర్భావ వేడుకలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రివాల్యుషనరీ సోషిలిస్ట్ పార్టీ (ఆర్ఎస్పీ) 85 ఆవిర్భావ వేడుకలను బుధవారం పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ఏ.శ్రీనివాసులు జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశంలో ఏర్పాటైన కమ్యూనిస్టు పార్టీలో ప్రధాన పార్టీగా 19 మార్చి 1940 సంవత్సరంలో త్రిదిబ్ చౌదరి ఆధ్వర్యంలో స్థాపించారన్నారు. ఆనాటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో ప్రజలు, రైతాంగం, ఉద్యోగ, కార్మిక, నిరుద్యోగ సమస్యలపై అనేక ఉద్యమాలను నడిపినటువంటి పార్టీ ఆర్ఎస్పీ అన్నారు. అంతే కాకుండా 1952 నుండి నేటి వరకు పార్లమెంటులో ప్రాతినిధ్యం వహిస్తూ ప్రజల పక్షాన పార్లమెంటులో పోరాటం నడుపుతున్నటువంటి పార్టీగా ఎదిగిందన్నారు. ఇతర వామపక్ష పార్టీలతో కలిసి ప్రజా పోరాటాలతో పాటు కార్మిక సమస్యలపై అనేక ఐక్య ఉద్యమాలను చేపట్టిన ఘనత ఉందన్నారు. భవిష్యత్తులో సైతం సొంతంగా, ఇతర వామ పక్ష పార్టీలను కలుపుకుని ప్రజా, కార్మిక సమస్యలపై బలమైన ఉద్యమాలను చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్, తిమ్మక్క, కృష్ణవేణి, బాష తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ దుర్గమ్మ ఖడ్గమాలార్చన సేవలో ఎమ్మెల్యే దగ్గుపాటి

## కుమారుడు మణిహాస్ జన్మదిన సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాభూమి, అనంతపురము



విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ఖడ్గమాలార్చన సేవలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి కుమారుడు దగ్గుపాటి మణిహాస్ జన్మదినం సందర్భంగా బుధవారం అమ్మవారిని ప్రత్యేకంగా దర్శించుకున్నారు. తన కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఖడ్గమాలార్చన సేవలో పాల్గొన్నారు. వేద మంత్రాలతో ఎమ్మెల్యే దగ్గుపాటి కుటుంబ సభ్యులను ఆలయ అర్చకులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ, అమ్మవారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. దుర్గమ్మ ఆశీస్సులతో రాష్ట్రం చల్లగా ఉంటుందని ఆయన ఆకాంక్షించారు.

# ప్రాధాన్యతా క్రమంలో సమస్యలు పరిష్కరిస్తాం -మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలోని ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు బుధవారం బాలకృష్ణ నివాసం వద్ద మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘ వ్యాప్తంగా వివిధ వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అర్జీల రూపంలో వారికి అందించి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ మాట్లాడుతూ, పట్టణ వ్యాప్తంగా ఉన్న ప్రజలు త్రాగు నీరు, మురుగు కాలువలు, రోడ్లు, వీధి దీపాలు, పెన్షన్, ఇళ్ల స్థలాలు తదితర సమస్యలపై 43 అర్జీలు అందించారన్నారు. వీరితో పాటు వివిధ అసోసియేషన్ కు చెందిన నాయకులు వారి సమస్యలపై అర్జీలు ఇచ్చారన్నారు. వచ్చిన ఫిర్యాదులన్నింటినీ పరిశీలన చేసి ప్రాధాన్యత రూపంలో ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు. పట్టణ వాసులు వారు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించు కోవడానికి వివిధ కార్యాలయం చుట్టూ తిరిగి ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని ఎమ్మెల్యే బాలకృష్ణ సూచనల మేరకు ప్రజా ఫిర్యాదులను స్వీకరిస్తున్నామన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని వారి సమస్యలను తమకు నేరుగా వివరిస్తే ప్రాధాన్యత పరంగా వాటిని పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోహన్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ శోభన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సహకార సంఘం స్థలంలోని ఆక్రమణలు తొలగింపు

ప్రజాభూమి, ముదిగుబ్బ





మండల కేంద్రమైన ముదిగుబ్బ లో హై స్కూల్ సర్కిల్ సమీపాన ముదిగుబ్బ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంకు ఉన్న స్థలాన్ని ఇటీవల కాలంలో పలువురు ఆక్రమిస్తూ వస్తున్నారు. దీనిపై ప్రజల నుండి ఫిర్యాదులు రావడం, వార్తా కథనాలు రావడం జరిగింది. దీనిపై స్పందించిన అధికారులు బుధవారం జెసిబి యంత్రాలతో వాటిని తొలగించారు.

పిఏసిఎస్ సబ్ డివిజనల్ అధికారి, అసిస్టెంట్ రిజిస్టర్ ముదిగుబ్బ పిఏసిఎస్ స్పెషలాఫీసర్ అయిన వన్నూరుస్వామి, ముదిగుబ్బ పిఏసిఎస్ సీఈవో శ్రీనివాసులు, ముదిగుబ్బ మేజర్ పంచాయతీ సర్పంచ్ మంజుల దేవి, ముదిగుబ్బ టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ నాయుడు ఆక్రమించిన సహకార సంఘానికి చెందిన స్థలాన్ని పరిశీలించారు. ఆక్రమించి పర్మినెంట్ షెడ్ నిర్మిస్తుండడాన్ని అడ్డుకొని జెసిబి యంత్రంతొ తోలగింప జేశారు. సహకార సంఘానికి గల 2-40 ఎకరముల విలువైన భూమిని ఇకనుండి ఎవరు ఆక్రమించినా కఠినమైన చర్యలు తీసుకోవడమే కాక కేసులను నమోదు చేయడం జరుగుతుందని వారు హెచ్చరించారు. రెండు సంవత్సరాల క్రితం సంఘానికి చెందిన స్థలాన్ని సర్వే చేయడంతో పలువురు నివాసం ఉంటున్న ఇల్లు సంఘం స్థలంలో ఉన్నట్లు తేలిందని వాటిపై కోర్టులో కేసులు నడుస్తున్నాయని గుర్తు చేశారు. ఈ స్థలాల్లో ఎవరైనా వ్యాపారాలు చేయదలచిన వారు డివిజనల్ అధికారులను సంప్రదించి డిపాజిట్ తో పాటు బాడుగలు చెల్లించి వాడుకోవచ్చని పిఏసిఎస్ స్పెషలాఫీసర్ పొన్నూరు స్వామి తెలిపారు.

# సిజేరియన్ ప్రసవాలు తగ్గించడమే ప్రభుత్వ ధ్యేయం-జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ శ్రీనివాస రెడ్డి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



సిజేరియన్ ప్రసవాలు తగ్గించడమే ప్రభుత్వ ధ్యేయమని, అందుకు అనుగుణంగా ప్రైవేటు అసుపత్రి, నర్సింగ్ వైద్యులు సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆదేశాల మేరకు బుధవారం జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీసుధ, బాలాజీ, వి.ఎస్.ఆర్ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్స్, సిద్ధార్థ ఆర్థో అండ్ చిల్డ్రన్స్ క్లినిక్ తో పాటు ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రసూతిపై ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడిట్ సిబ్బంది ఆయా అసుపత్రుల్లో పిసి పిఎన్ డిటి, స్కాన్ నివేదికలతో పాటు వివిధ రకాల అన్ని వివరాలను పరిశీలన చేసి ఆడిట్ నిర్వహించారు. అనంతరం డాక్టర్ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్ర భుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులనందు ఎక్కువ శాతం సాధారణ ప్రసవాలే జరిగే విధంగా వైద్యులు చూడాలన్నారు. సిజేరియన్ ప్రసవాలు నిరోధించాలన్నారు. ప్రజలకు సురక్షిత ప్రసవ సేవలు అందించడానికి వైద్యులు కృషి చేయాలన్నారు. అదే విధంగా ఆడిట్ లో భాగంగా ఈ ప్రసూతి ఆడిట్ నిర్వహణ మాతాశిశు మరణాలు తగ్గించడానికి నిర్వహించే ప్రక్రియని, ప్రసూతి సేవలను సమీక్షించడం, ప్రమాణాలు పాటించడం, సేవల నాణ్యతను పరిశీలించడం జరుగుతుందని వివరించారు. ఆడిట్ లో ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వాహకుల తోపాటు ఆడిట్ టీమ్ యస్.ఓ. కళాధర్, డిహెచ్ ఈ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వేలం రద్దు వెనుక ఆంతర్యమేమిటో....!!-గుత్తేదారులు పోటీపడినా వేలం నిర్వహించని అధికారులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పురపాలక సంఘ ఆధీనంలో ఉన్న దినసరి కూరగాయల మార్కెట్, రోడ్డు మార్జిన్ లపై వ్యాపారాలు నిర్వహించే వ్యాపారుల నుండి సుంకం వసూలు తీసుకోవడానికి, అదేవిధంగా చిన్న పశువులు వాటి తోళ్ల మార్కెట్, పెద్ద పశువులు వాటి తోళ్ల మార్కెట్, పరిగి బస్టాండు ఆవరణంలోని ఖాళీ స్థలములలో వాహనాలకు ఫీజు వసూలుకు సంబంధించి మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. ఇందులో తొలుత పరిగి బస్టాండ్ ఆవరణంలోని ఖాళీ స్థలానికి బహిరంగ వేలాన్ని అధికారులు రూ.19.22 లక్షల సర్కార్ వారి పాటతో ప్రారంభించారు. దీనిని అన్వర్ రూ. 21.75 లక్షలకు దక్కించుకున్నారు. అయితే 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఇదే స్థలం రూ.21.10 లక్షలకు పోయింది. అయితే 2023- 24వ ఆర్థిక సంవత్సరంలో దీనిని అమాంతంగా రూ. 4 లక్షల కన్నా తక్కువకు బహిరంగ వేలం నిర్వహించారు. 2024- 25 ఆర్థిక సంవత్సరంలో అధికారులు బహిరంగ వేలం నిర్వహించగా రూ.17.51 లక్షలకు దక్కించుకున్నాడు. మూడు సంవత్సరాల సరాసరిని తీసుకొని 2025 - 26 ఆర్థిక సంవత్సరం కోసం అధికారులు సర్కార్ వారి పాట రూ. 19. 22 లక్షలతో పాటను ప్రారంభించి రూ. 21.75 లక్షలకు మమా అనిపించారు. అనంతరం చిన్న పశువులు వాటి తోళ్ల మార్కెట్ బహిరంగ వేలం నిర్వహించగా రూ.7.30 లక్షలకు మాయే జబీన్ పాటను దక్కించుకున్నారు. అనంతరం పురపాలక సంఘ దినసరి కూరగాయల మార్కెట్, రోడ్డు మార్జిన్ లపై నిర్వహించే వ్యాపారాల పై సుంకం వసూలు చేయడానికి కోసం బహిరంగ వేలం నిర్వహించారు. అధికారులు మూడు సంవత్సరాల సరాసరిని లెక్కించి రూ. 42.18 లక్షలతో పాటను ప్రారంభించారు. దీనికోసం గుత్తేదారులు పోటీపడి మరీ వేలంలో పాల్గొన్నారు. తొలుత అల్తాఫ్ అనే గుత్తేదారుడు రూ

4.30 లక్షలతో పాటలు ప్రారంభించి, రూ. 64.25 లక్షల వరకు పోటీపడి మరి గుత్తేదారులు పాడారు. అయితే మున్సిపల్ కమిషనర్ అనుకున్న దానికన్నా గుత్తేదారులు అధికంగా పాడుతున్నారని గ్రహించి వేలంపాటను రద్దు చేస్తున్నట్లు ప్రకటించి వెళ్లిపోయారు. అప్పటికే పరిగి బస్టాండ్ ఆవరణంలోని ఖాళీ స్థలం, చిన్న పశువులు వాటి తోళ్ల మార్కెట్ కు సంబంధించి వేలం నిర్వహించిన వాటిని ఖరారు చేసి, పురపాలక సంఘ దినసరి కూరగాయల మార్కెట్, పెద్ద పశువులు వాటి తోళ్ల మార్కెట్ కు సంబంధించి వేలంపాటలను రద్దు చేస్తున్నట్లు రెవెన్యూ అధికారిణి విజయభారతి పేర్కొన్నారు. అయితే పురపాలక సంఘానికి దినసరి కూరగాయల మార్కెట్ నుంచి వచ్చే ఆర్థిక సంవత్సరానికి మున్సిపల్ అధికారులు నిర్ణయించిన దానికన్నా రూ. 22 లక్షలకు పైగా ఆదాయం వస్తున్నప్పటికీ బహిరంగ వేలం నిర్వహించకుండా వాయిదా వేయడంలో ఆంతర్యం ఏమిటన్నది అర్థం కావడం లేదు. వేలంపాట ఇదేవిధంగా కొనసాగి ఉంటే దాదాపు దినసరి కూరగాయల మార్కెట్ రూ. 80 లక్షల వరకు గుత్తేదారులు పాడేవారు. గత ఆర్థిక సంవత్సరం రూ. 42 లక్షలకు అధికారికంగా దక్కించుకున్న గుత్తేదారుడు అనధికారికంగా రూ. 75 లక్షలకు ఇతరులకు ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఆదాయాన్ని పెంచాల్సిన అధికారులు ఆదాయం వస్తుందని తెలిసినప్పటికీ అర్ధాంతరంగా బహిరంగ వేలం పాట రద్దు చేయడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పకడ్బందీగా దినసరి కూరగాయల మార్కెట్ బహిరంగ వేలంను పకడ్బందీగా నిర్వహిస్తే పురపాలికకు భారీగా ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ బహిరంగ వేలంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు మేనేజర్ సుధాకర్, రెవెన్యూ అధికారిణి విజయభారతి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాము, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అనంతలో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్- ఇందుకోసం అవసరమైన భూసేకరణ చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

జిల్లాలో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేయనుండగా, ఇందుకోసం అవసరమైన భూసేకరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని జిల్లా స్కిల్ డెవలప్మెంట్ కార్యాలయం వద్దనున్న భూమిని, సెంట్రల్ యూనివర్సిటీ అడ్మిన్ బిల్డింగ్ ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ కంపెనీల భాగస్వామ్యంతో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ల్యాబ్ ను జిల్లాలో ఏర్పాటు చేయడం జరుగుతోందని, ఇందుకోసం అవసరమైన భూసేకరణ చేపట్టాలన్నారు. రాయలసీమకు సంబంధించి అనంతలో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ల్యాబ్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సెంటర్ కోసం నగరంలో ఎక్కడెక్కడ స్థలం ఉంది అనేది పరిశీలించాలని, 24 గంటల్లోగా స్థల పరిశీలన చేయాలని జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి, సర్వే ఏడి, తహసిల్దార్ లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవ నాయుడు, జేఎన్టీయూ వైస్ ఛాన్సర్ హెచ్.సుదర్శన్ రావు, సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొ.కోరి, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, సర్వే ఏడి రూప్ల నాయక్, తహసిల్దార్ హరికుమార్, మండల సర్వేయర్ రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.



## 20న ఆదరణ పథకానికి నమోదు చేసుకోండి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



వెనుకబడిన తరగతుల పరిధిలోని కులవత్తుల వారికి 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం ఆదరణ పథకం కింద పనిముట్లు అందజేస్తుందని, ఇందుకుగాను ఈనెల 20వ తేదీన ఎంపీడీవో కార్యాలయ పరిధిలో బీసీలు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఎంపీడీవో ఆర్.రమణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాయి బ్రాహ్మణులు, కార్పెంటర్లు, మత్స్యకారులు, స్వర్ణకారులు, కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, రజకులు, టైలరింగ్, శిల్పకారులతో పాటు అన్ని రకాల సంప్రదాయ చేతి వృత్తులలో ఉన్నవారు నమోదు చేసుకోవచ్చని ఆయన చెప్పారు. వీరి నమోదు పరిశీలించి వారి వృత్తులు మెరుగు పరుచుకునేలా అవసరమైన సామగ్రి ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. 20 వ తేదీ ఉదయం 11 గంటలకు ఎంపీడీవో కార్యాలయ సభా భవనంలో ఆదరణ పథకం నమోదు కోసం హాజరు కావాలని ఎంపీడీవో సూచించారు.

## 307 మంది గృహ లబ్ధిదారులకు అదనపు సాయం.

ప్రజాభూమి పోరుమామిళ్ల:

పక్కా గృహాలు మధ్యలో నిలిపివేసిన 307 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం అదనపు సాయం అందిస్తోందని ఎంపీడీవో రమణారెడ్డి తెలిపారు. మండలంలోని 15 పంచాయతీల పరిధిలో 151 మంది బీసీలు , 151 మంది ఎస్సీలు , 5 మంది ఎస్టీలు ఉన్నారని చెప్పారు. బీసీలు, ఎస్సీలకు రూ. 50వేలు, ఎస్టీలకు రూ. 75 వేలు వంతున అదనపు సాయం అందిస్తున్నట్లు చెప్పారు. అత్యధికంగా పోరుమామిళ్ల పంచాయతీలో 107 మంది, రంగసముద్రం పంచాయతీలో 74 మంది, మిగతా పంచాయతీలలో 126 మంది ఉన్నారని, వీరంతా త్వరితగతిన ఇళ్ల నిర్మాణంను పూర్తి చేయాలని ఆయన కోరారు

## క్షయ పరీక్షలు తప్పనిసరి కడప డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ కె నాగరాజు

ప్రజా భూమి, కడప సిటీ:



బుధవారం నాడు కడప పట్ట ణమందు గల ఆర్కే నగర్ యు పి హెచ్ సి నందు టీబీ ముక్తభారత్ లో భాగముగా నిర్వహి %శీ%చిన కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ కెనాగరాజు మా ట్లాడుతూ టీబి అనేది ప్రాణాం తకమైన వ్యాధి కాదు,కానీ దా ని రోగనిర్ధారణ పరీక్షచాలా సు లభతరమైన పరీక్ష అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఆ యన టీ బి నిర్ధారణ పరీక్షలు ప్రారంభించినారు.ఒక వ్యక్తికి టీ బీ ఉన్నట్లయితే ఆ ఇంట్లో ఉం డే ప్రతి వ్యక్తి టీబి పరీక్షను చే యించుకుంటం శ్రేయస్కరం అ న్నారు.పరీక్షల్లో పాజిటివ్ వచ్చి న వ్యక్తులు తప్పనిసరిగా టి బి కోర్స్ మందులు వాడాలి.టీ బి ముక్తభారత్ లో భాగముగా క్ష య లేని ప్రాంతాలను గుర్తించ డానికి ఇలాంటి పరీక్షలు దోహ ద పడతాయి అని డి ఎం హెచ్ ఓ డాక్టర్ కెనాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ రవి బాబు, జిల్లా ఇన్నైజేషన్ అధికారి డాక్టర్ఉమామహేశ్వర్రెడ్డి డి పి ఎం ఓ డాక్టర్ శశి భూషణ్ జిల్లా మలేరియా అధికారి మ నోరమ,డి ఈ ఎం ఓ భారతి, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి క్షేత్ర కూల్చివేత భవనాల పునర్నిర్మాణ పనులు వేగవంతం

ప్రజాభూమి పోరుమామిళ్ల :



శ్రీ అవధూత కాశి నాయన మండలంలోని జ్యోతి క్షేత్రంలో ఇటీవల ఫారెస్ట్ అధికారులు కూల్చివేసిన భవనాలను మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మండల నాయకుడు బసిరెడ్డి రవీంద్రారెడ్డి పర్యవేక్షణలో పునర్నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి.. ఈ సందర్భంగా రవీంద్రారెడ్డి మాట్లాడుతూ మంత్రి లోకేష్ ఆదేశాల మేరకు కూల్చి వేసిన భవనాల పునర్నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. జ్యోతి క్షేత్ర సమస్యపై మంత్రి స్పందించడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న కాశిరెడ్డి నాయన భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. జ్యోతి క్షేత్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. అతి త్వరలో కూల్చివేసిన భవనాలను పూర్తి చేసి పున ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు.

## సునీత విలియమ్స్ కు శుభాకాంక్షలు తెలిపిన జనసేన నేత దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



భారత సంతతికి చెందిన ప్రముఖ వ్యోమగామి సునీతా విలియమ్స్ అద్భుతమైన అంతరిక్ష యాత్రను విజయవంతంగా పూర్తి చేసి భూమి పైకి తిరిగివచ్చిన సందర్భంగా జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ ఆమెకు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతేడాది జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక 'స్టారైనర్'లో సునీత, విల్మోర్ లు ఐఎస్ఎస్ కు వెళ్లారని అయితే 8 రోజుల్లో పూర్తవాల్సిన ఈ అంతరిక్ష ప్రయాణం స్టారైనర్ లో సాంకేతిక సమస్యల కారణంగా 9 నెలల పాటు పొడగించబడిందని చెప్పారు. అయినప్పటికీ ఆత్మస్థైర్యంతో ముందుకు సాగి అంతరిక్షంలో ఎక్కువ రోజులు గడిపిన మహిళా వ్యోమగామిగా సునీతా విలియమ్స్ కొత్త రికార్డు నెలకొల్పారని, ఆమె పేరు అంతరిక్ష పరిశోధనా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఘన విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, సునీతా విలియమ్స్ వంటి మహనీయులు దేశ యువతకు ముఖ్యంగా మహిళలకు ప్రేరణగా నిలుస్తారని దాసరి రవిశంకర్ అన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు నాగ మల్లికార్జున, మహబూబ్ బాషా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన బస్టాండ్ వెంటనే ప్రారంభించండి

**- ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు**

**- ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి**

ప్రజాభూమి, వేంపల్లె



నూతనంగా నిర్మితమైన ఆర్టీసీ బస్టాండ్ ని వెంటనే ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆర్టీసీ బస్టాండ్ ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ మేజర్ పంచాయితీ వేంపల్లెలో దాదాపు 40 వేలకు పైగా జనాభా ఉందన్నారు. మండల కేంద్రమైన వేంపల్లె, చుట్టు మండలాలైన చక్రాయిపేట, విఎన్ పల్లి, వేముల, పెండ్లిమర్రి లకు కేంద్ర బిందువు అన్నారు. అనునిత్యం ప్రయాణీకులతో కిటకిట లాడే బస్టాండ్ ని గత వైకాపా ప్రభుత్వం కూల్చేసి, రూ.2.30 కోట్ల వ్యయంతో నూతనంగా బస్టాండ్ ని నిర్మించిందన్నారు. అయితే ఇంతవరకు ప్రారంభానికి నోచుకోలేదని, దీంతో ప్రయాణికులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు మండిపడ్డారు. ఇలాగే ఉంటే బస్టాండ్ శిథిలావస్థకు చేరుకుంటుందని, ఏ మాత్రం ఆలస్యం చేయకుండా బస్టాండ్ ప్రారంభించి వినియోగంలోకి తేవాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ధృవకుమార్ రెడ్డి, నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, అనిల్ కుమార్ రెడ్డి, రామాంజనేయులు రెడ్డి, వెంకటేష్, చెన్నకేశవ, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన దిగుబడులకు చర్యలు పాటించాలి

**- ఉద్యానవన శాఖ జిల్లా అధికారిణీ సుభాషిణి**

ప్రజాభూమి, వేంపల్లె



మామిడిలో నాణ్యమైన దిగుబడి సాధించేందుకు తగిన చర్యలు పాటించాలని ఉద్యానవన శాఖ అధికారిణీ సుభాషిణి అన్నారు. బుధవారం మండల పరిధిలోని అలిరెడ్డిపల్లి గ్రామంలో రైతులు సాగు చేసిన మామిడి తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మామిడి రైతులకు పలు సలహాలు సూచనలు చేశారు. ఉత్తమ యాజమాన్య పద్ధతులను కాయ కోత అనంతరం, కొమ్మ కత్తిరింపు, సమగ్ర ఎరువుల వాడకం వంటివి చేపట్టిన తోటల్లో మాత్రమే పిందె నిలబడి, మంచి కాయలు రావడం జరిగిందన్నారు. ఎండ ఉద్ధృతి అధికంగా ఉన్నందున ఫ్రూట్ కవర్లు వాడితే చీడ పీడలు, వడ గాలుల నుంచి నాణ్యమైన దిగుబడి వస్తాయని చెప్పారు. దీనికి ఉద్యానవన శాఖ ద్వారా హెక్టార్ కీ రూ. 10 వేలు సబ్సిడీ అందిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఉద్యానవన శాఖ మండల అధికారి రెడ్డయ్య, రైతు సేవా కేంద్రం సిబ్బంది మహేష్, ప్రసన్న, రైతులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

ప్రజాభూమి ముద్దనూరు

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని సిఐ దస్తగిరి పేర్కొన్నారు. స్థానిక పాత బస్టాండ్ ఆవరణంలో బుధవారం స్టేట్ బ్యాంకు కి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు కళాజాత కళాకారుల ఆధ్వర్యంలో సైబర్ నేరాల నుండి ప్రజలు ఎలా బయటపడాలో అవగాహన కల్పిస్తూ ఏ బ్యాంకు కి అయిన కస్టమర్ కు ఫోన్ చేసి ఓటిపి అడగదని అన్నారు, అలాగే మీ అకౌంట్లో నుండి సైబర్ నెరగాలి డబ్బు లాక్కున్నట్లయితే 24 గంటల్లోగా సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ సిబ్బంది పోలీసులు ప్రజలు పాల్గొన్నారు.

## పంచాయతీ సెక్రెటరీ పై చర్యలు తీసుకోవాలి

ప్రజాభూమి, ముద్దనూరు



స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో బందలకుంట విఆర్ఓ చందన బందరు కుంట పంచాయతీ సెక్రటరీ పై చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ వరద కిషోర్ కు వినతి పత్రం వివరాల్లోకి వెళితే, విఆర్ఓ గా విధులు నిర్వహిస్తున్న వి చందన అను నాపై బొందలకుంట పంచాయతీ సెక్రటరీ అయిన SMS మౌలానా గత నెలనందు జీతం పెట్టకుండా దానికి సంబంధించి పలుమార్లు అడిగినప్పటికీ కాలయాపన చేస్తూ మానసిక బాధకు గురి చేస్తున్నాడ ని ఆమె ఆవేదన చెందింది. నాకు తెలియకుండా మండల అధికారులకు ఫిర్యాదు చేస్తావా అనిఈ నెల కూడా జీతం పెట్టనని కావాలంటే నీకు దిక్కు ఉన్నచోట చెప్పుకో పో నాకు నువ్వు ప్రొసీడింగ్స్ ఇవ్వు నువ్వు %శీం% పెడితే నేను ఎందుకు ఫార్వర్డ్ చేయాలి నీకు ఇష్టం వచ్చినట్లు ఉంటావా అని అన్నాడు అని ఆమె తెలిపింది. మండల అధికారులకు చెప్తే నేను చేస్తానా, ఎమ్మార్వో ఎవరు లీవ్ అప్రూవల్ ఇవ్వడానికి , మాకు చెప్పకుండా సర్వే లు అంటూ బుద్ధి పుట్టినట్టు తిరుగుతుంటే నేను ఓడి లు అప్రూవ్ చేయను అంటూ అవమానించారని ఆవేదన వ్యక్తం చేసింది. అనంతరం తహసిల్దార్ వరద కిషోర్ రెడ్డి గారికి నేను విన్నపించుకోగా మా స్వయానా పంచాయతీ సెక్రటరీ అయిన SMS మౌలానా వారికి ఫోన్ చేసి మాట్లాడినప్పటికీ ఎలాంటి సమాధానం ఇవ్వకుండా మళ్ళీ నీవు మీ MRO కి నాపై కంప్లైంట్ చెప్తావా , నీకు ఇప్పటి నుండి ఎలా జీతం వస్తుందో అని నేను చూస్తా అని బెదిరిస్తున్నాడని తెలిపింది.తదుపరి మా గ్రామ రెవెన్యూ అధికారులతో కలిసి నేను మండల అభివృద్ధి అధికారికి, తాసిల్దార్ వినతి పత్రం అందజేస్తూ సెక్రెటరీ పై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను విన్నవించుకున్నట్లు తెలిపారు.

## ఇచ్చిన హామీలను నెరవేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

**ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం**

**ప్రజాదర్బార్ లో బీటెక్ రవి**

ప్రజాభూమి, పులివెందుల



ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని, ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సాధించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) అన్నారు. బుధవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఆయనప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పులివెందులనియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో శరవాణిలో మాట్లాడి పరిష్కరింప జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒకటి ఒకటి నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు పెన్షన్ పెంచడం, ఉచిత గ్యాస్ అందించడం, రైతులకు 90% తో డ్రిప్పు పరికరాలు ఇవ్వడం కూడా జరుగుతుందన్నారు. తొందర్లో ఉచిత బస్సు ప్రయాణం , నిరుద్యోగ భృతి, ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న పనులను కూడా ప్రారంభించడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో సునీల్ కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## పులివెందుల ప్రజల నీటి కష్టాలు

**నీరు కావాలంటే.. నిద్దుర మేలుకోవాల్సిందే**

**అర్థరాత్రి 12 నుంచి తెల్లవారుజామున 4 వరకు నీటి సరఫరా**

**వార్డు లో కన్నెత్తి చూడని మున్సిపల్ అధికారులు**

ప్రజాభూమి,పులివెందుల

కొన్ని వార్డులలో ప్రజలు ప్రతి రోజు జాగారం చేస్తున్నారు. జాగారం అంటే శివరాత్రి రోజు చేసే జాగారం కాదండోయ్. నీటి కోసం.. ఉదయమే నీరు కావాలంటే రాత్రుళ్ళు నిద్ర మేలుకోవాల్సిందే. లేకపోతే ఆ ఇంటిల్లిపాదికి నీటి కష్టాలే. ఈ ప్రజల జాగారం కూడా మారుమూల ప్రాంతాల్లో అనుకుంటే పొరపాటే పులివెందుల పట్టణంలోని కొన్ని వార్డులలో గత 20 రోజులుగా ప్రజలు నిద్ర మేలుకొని ఇబ్బందులు పడుతుంటే మున్సిపల్ అధికారులు మాత్రం ఏమీ పట్టనట్లు వార్డు వైపు చూడటం మానేశారు. పగలంతా పనికి వెళ్లొచ్చి రాత్రిళ్ళు నీటి కోసం మేల్కోవాల్సి వస్తుందని స్థానికులు వాపోతున్నారు. పట్టణంలోని నగిరిగుట్ట, బయమ్మ తోట, చిన్నన్న రూములు, మంగళ కాలనీ లతోపాటు కొన్ని ప్రాంతాలలో నీటి ఎద్దడి ఎక్కువగా ఉంది. నగిరిగుట్టలో గత నెల క్రితం మోటర్ రిపేరు కావడంతో మున్సిపల్ అధికారులు కనీసం మోటర్ రిపేరు చేయించకుం డా కాలయాపన చేస్తున్నారు. మోటర్ రిపేర్ చేయించకుండా కొన్ని రోజుల క్రితం నగిరిగుట్టలోని వాటర్ ప్లాంట్ లో ఉన్న మోటర్ నీటిని వార్డులకు సరఫరా చేశారు.అయితే వాటర్ ప్లాంట్ యజ మాని ఉదయం నీటి సరఫరాకు ఒప్పుకోకపోవడం తో రాత్రిళ్ళు నీటి సరఫరా చేస్తున్నారు దీంతో రాత్రి 11 నుంచి తెల్లవారుజామున నాలుగు గంటల వరకు నీరు వదులుతున్నారని ఆ సమయంలో నీరు పట్టుకోవడానికి ఇబ్బందిగా ఉందని ప్రజలు వాపోతున్నారు. ఇంత జరుగుతున్నా కనీసం మున్సిపల్ అధికారులు మాత్రం మోటర్ మరమ్మత్తులు చేపట్టకపోవడం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి చిరునామాగా ఇప్పుడే ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి మోటర్లు మరమ్మత్తులు చేయించి నీటి సరఫరా యధా విధంగా అయ్యేట్టు చూడాలని స్థానికులు కోరుతున్నారు. లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపడతామన్నారు.


## జగన్ ఇలాఖాలో వైసీపీకి జలక్

**పులివెందుల మున్సిపాలిటీని కైవశం చేసుకోవడమే లక్ష్యం**

**సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులై వైకాపా నుండి టిడిపిలోకి**

**పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్**

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణములోని రాజారెడ్డి కాలనీకి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు పులివెం దుల మున్సిపాలిటీ టీడీపీ నాయకులు ఆధ్వర్యం లో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) సమక్షంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలో బుధవారం చేరారు . టిడిపి పార్టీలో చేరిన సురేంద్ర నాథ్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ద్వారకనాథ్ రెడ్డి, త్రిలోకనాథ్ రెడ్డి, తదితరులకు బీటెక్ రవి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టిడిపి పార్టీలో చేరిన వారు మాట్లాడుతూటీడీపీ కూటమితోనే భవిష్యత్ సాధ్యమని వారన్నారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ మీకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటావన్నారు. సమస్య లను పరిష్కారం చేస్తం, ఇది ప్రజా ప్రభుత్వం ప్రజల కోసమే పనిచేస్తుంది అన్నారు.జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో పులివెందుల మున్సిపాలిటీని కైవశం చేసుకునేం దుకు ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలన్నారు. పులివెందుల మున్సిపాలిటీ కైవశం చేసుకోవడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో తూగుట్ల మధుసూదన్ రెడ్డి,మహబూబ్ బాషా, నల్లగారి భాస్కర్ రెడ్డి, కాశీం వలి, తదిత టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరింప చేయాలి

**తహశీల్దార్ ను కలిసిన పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్.**


ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మండలం రెవిన్యూ అధికారి నజీర్ అహ్మద్ ను కాంగ్రెస్ పార్టీ పులివెందుల ఇంచార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డిలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పులివెందులలోని ప్రజా సమస్యలను తహశీల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు. తమ వద్దకు వచ్చిన పలు సమస్యలను గురించి తహశీల్దార్ కు వారు వివరించారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ పులివెందుల మండలంలో ప్రజా సమస్యలు, రెవిన్యూ సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కారం కోసం తాసిల్దార్ ను కలవడం జరిగిందన్నారు. రైతుల సమస్యలను, సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో ఈ సమస్యలపై ఆయన స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. అంతకు ముందుగా తహశీల్దారును వారు దుశ్శాలవాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.


## వేర్వేరు రోడ్డు ప్రమాదాలలో ఇరువురికి తీవ్ర గాయాలు పరిస్థితి విషమం

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలో వేర్వేరు ప్రాంతాలలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో వెంగ గురుడు, వెంక టేష్ అనే ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యా యి. పట్టణంలోని కోర్టు సర్కిల్ సమీపంలో వెంగ గురుడు అనే యువకుడు ద్విచక్ర వాహనంలో వేగంగా వెళ్లి డివైడర్ను ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. అలాగే పార్నపల్లి రోడ్డు కోతి సమాధి సమీపంలో ద్విచక్ర వాహనంలో వెళ్తున్న వెంకటేశు అనే వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో వెంకటేష్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘట నలలో స్థానికులు గాయపడిన క్షతగా త్రులను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.గాయపడినవారిని పరీక్షిం చిన వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగై న వైద్యం కోసం కడపకు తరలించారు పూర్తి వివరాలు తెలియాల్సింది.

# మోహన్ బాబు జన్మదిన సందర్భంగా యంబియులో రక్తదానం




ప్రజా భూమి,చంద్రగిరి:

మోహన్ బాబు జన్మదిన సందర్భంగా ఎంబీయూలో రక్తదానం చేశారు . ఈ కార్యక్రమాన్ని ఎంబీయూ ఛాన్సలర్ మంచు విష్ణు సతీమణి విరానికా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలో నర్సింగ్ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులు 500 మంది రక్తదానం చేశారు. అలాగే100 మందికి పైగా విద్యార్థులు అవయవ దానం చేస్తామని రిజిస్టర్ చేసుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతిలోని సిమ్స్, రుయా, మెటర్నిటీ, అమర,మారుతి,ఎన్ టిఆర్ ట్రస్ట్ హాస్పిటల్ వారి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంబి యుఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వరి,ప్రో.వోస్ట్ డా"నాగరాజ రామారావ్, వైస్ ఛాన్సలర్ ప్రొ. కరుణాకరన్, నర్సింగ్ ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులకు పని ఒత్తిడి తగ్గించాలి

## ఎం పీ డీవో కు వినతి పత్రం అందజేసిన పంచాయతీ కార్యదర్శులు



ప్రజా భూమి మార్కాపురం

గ్రామ పంచాయతీ కార్యదర్శులకు పని ఒత్తిడితగ్గించాలని కోరుతూ మండలం లోని పంచాయతీ కార్యదర్శులందరూ కలిసి బుధవారం స్థానిక ఎంపీడీఓ బి.శ్రీనివాసులకి కార్యదర్శులు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం13రకాలసర్వేచేస్తున్నట్లు తెలిపారు. సర్వేలతో పాటు ఇంటి పన్ను, కుళాయి పన్నులు వసూలు చేయడంలోకార్యదర్శులుఉక్కి రిబిక్కిరవుతున్నామన్నారు. ప్రభుత్వం ఇంకా 26 రకాల పనులు చేయాలని,ఒత్తిడి చేయడం వల్ల విధులునిర్వహిస్తున్న కార్యద ర్శులుమానసికంగా శరీరకంగా అలసిపోతున్నామని, సెలవు దినాలలో కూడా పనులు అప్పగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈవిషయాన్నిఉన్న తాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరారు. వినపత్రం ఇచ్చిన వారిలో మోహన రావు,పెద్దిరాజు శ్రీను,విజయలక్ష్మి, కుమారి,రేవతి హర్ష,దిలీప్ సుబ్బారావు, రంగారెడ్డి తదితరులు ఉన్నారు.

# బజాజ్ ఎలక్ట్రికల్ నూతన ఆటోను ప్రారంభించిన ఎం వి ఐ మాధవరావు



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని కాలేజీ రోడ్ల గల బాలాజీ బజాజ్ ఆటో షో రూమ్ లో నూతనంగా అత్యాధునిక సాంకేతికలతో కూడిన బజాజ్ ఎలక్ట్రికల్ ఆటోలను మార్కాపురం ఎం వి ఐ మాధవరావు బుధవారం ఉదయం ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు లైసెన్సులు తప్పనిసరిగా కలిగి ఉండాలని రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంపొందించుకోవాలని ఆయన డ్రైవర్లను కోరారు. ఈ సందర్భంగా బాలాజీ ఆటోమోటివ్స్ ఎండి నాయిడి వీరయ్య చౌదరి మాట్లాడుతూ ఈ ఎలక్ట్రికల్ ఆటో ఒకసారి చార్జింగ్పెట్టినట్లయితే251 కిలోమీటర్ల వరకు వస్తుంది అని ఆయన అన్నారు, ఆటో డ్రైవర్లు చార్జింగ్ ఆటో లను కొనుగోలు చేసి మీ ఆర్థిక పురోగతికి పాటుపడాలని ఆయన ఆటో డ్రైవర్లను కోరారు, ఈ కార్యక్రమంలో బజాజ్ ఏ ఎస్ ఎం కృష్ణ ప్రియ, జిఎం నవీన్ కుమార్, బజాజ్ ఫైనాన్స్ప్రతినిధులు రమణారెడ్డి, పాల్గొన్నారు.

# పొలంపిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రైతులకు భూసార పరీక్షలపై అవగాహన కల్పించిన ఏవో

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం. మండలంలోని ఇడుపూరు బోడపాడు గ్రామాల యందు పొలంపిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఆయన రైతులతో కలిసి మిరప పంటను పరిశీలించి సస్యరక్షణ చర్యల గురించి తెలిపారు.ఇడుపూరు, బోడపాడు గ్రామాల రైతుసేవాకేంద్రాల యందు గ్రామసభలు నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభలలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, భూసార పరీక్షలు సేకరించే విధానం గురించి, వాటి వలన కలిగే లాభాల గురించి ఆయన రైతులకు వివరించాడు. భూసార పరీక్షలు చేసేప్పుడు పాటించవలసిన పద్ధతులలో ముఖ్యంగా మట్టి నమూనాలను గట్ల పక్కన, చెట్ల నీడలో, నీళ్లు నిలబడే చోట, గుంటల్లో తీయరాదని, మట్టి నమూనాలను చదరంగా ఉన్నచోట ఒక అడుగు %జ% ఆకారంలో గుంత తీసి తీయాలని, తరువాత నీడలో ఆరబెట్టి, చతుర్విభజన పద్ధతిలో చేసి 500 గ్రాముల మట్టిని సేకరించి, పరీక్షకు పంపాలని తెలిపారు. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా రసాయన ఎరువులు వాడుకోవాలని, దీని వలన నేల ఆరోగ్యం కాపాడుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇడుపూరు, బోడపాడు రైతుసేవా కేంద్రం సిబ్బంది సాయిరాం, పావనేశ్వరి మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ ఎస్ఐ సాయంతో విద్యార్థినికి పరీక్ష రాసే అవకాశం

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీస్ అధికారులు మరియు సిబ్బంది కలసి జిల్లాలో పదో తరగతి పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు. పరీక్షల సమయంలో అత్యవసర పరిస్థితులు ఎదురైతే సహాయం చేయడానికి జిల్లా ఎస్పీ ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేయటం జరిగింది. అందులో భాగంగా ఈ రోజు బుధవారం మార్కాపురం పట్టణంలో 9 గంటలకే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్న సమయంలో ఓ విద్యార్థి మాత్రం గర్ల్స్ ప్రభుత్వ హైస్కూల్ లో పరీక్ష రాయాల్సి ఉండగా పొరపాటున బాయ్స్ జడ్పీహెచ్ స్కూల్ పరీక్ష కేంద్రానికి వచ్చింది. అక్కడికి వచ్చి చెక్ చేసుకోగా పరీక్ష కేంద్రం ఇక్కడ కాదని తెలియడంతో కంగారు పడి పరుగులు పెట్టడంతో పరీక్షా కేంద్రం వద్ద విధులు నిర్వహిస్తున్న మార్కాపురం ట్రాఫిక్ ఎస్సై అహరోను గమనించి ఆ విద్యార్థిని తన వాహనంపై పరీక్ష కేంద్రానికి సమయానికి చేర్చి పరీక్ష రాసేలా చేశారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థిని దించడంతో అక్కడున్న విద్యార్థులతోపాటు విద్యార్థిలు ప్రత్యేక పోలీస్ టీమ్లు ఏర్పాటు చేసినందుకు జిల్లా ఎస్పీ కి మరియు సకాలంలో స్పందించిన ఎస్సైఅహారన్ కి కృతజ్ఞతలు తెలియజేసారు. పోలీసులు మానవత్వం సమయస్ఫూర్తి ఈ సంఘటనతో కనిపించిందని అన్నారు.పరీక్ష వ్రాసే విద్యా ర్థులు ఎలాంటి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాల లోనికి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిం చారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో పరీక్షలు జరిగే సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసివేసే విధంగా చర్యలు తీసుకున్నారు. పరీక్షా సమయంలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూస్తున్నారు. ప్రతిరోజు పరీక్ష పూర్తయ్యే వరకు సిబ్బంది అందరు అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తూ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగాజరగడానికి పోలీస్శాఖ తరఫునుండి అన్నిచర్యలు తీసుకుంటున్నారు.

# తాగునీటి ఎద్దడి నివారణకు కృషి చేస్తాం

## - ట్యాంకర్లతో తాగునీరు సరఫరా
## - హర్షం వ్యక్తం చేసిన కాలనీ వాసులు

ప్రజాభూమి, వేంపల్లె



వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా నివారణకు కృషి చేస్తామని మాజీ ఎంపిటిసి ఎస్.రఘునాథ్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో తాగునీటి సమస్యపై ఆయన స్పందించి టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి సూచనల మేరకు తన సొంత నిధులతో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలనలో ఇష్టానుసారంగా పాపాగ్ని నదిలో ఇసుక తవ్వకాలు జరిపారని, దీంతో నదిలో భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో నీటి ఎద్దడి తలెత్తినట్లు వెల్లడించారు. ఈ సమస్యపై దృష్టి సారించి, సమస్య పరిష్కారానికి శాస్వత చర్యలు తీసుకుంటామని, ఈ విషయాన్ని తమ పార్టీ పులివెందుల ఇంచార్జీ బిటెక్ రవి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దక్కారమేష్, బుజ్జి, వెల్డింగ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# మానవీయ కోణంలో స్పందించిన జడ్జి

## మతి స్థిమితం లేని యువతికి వైద్యం చేయండి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

సుమారు పది రోజుల నుంచి కాకినాడ నగరంలో మతిస్థిమితం లేక శరీరంపై సగం దుస్తులు కప్పుకుని తిరుగుతున్న యువతికి మానవీయ కోణంలో ఒక జడ్జి స్పందించగా ఆమె ఆదేశాలతో వైద్యం అందుతోంది. పైగా ఆ మతిస్థిమితం లేని యువతికి జడ్జి సహకారంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందించడమే కాక మామూలు స్థితికి వచ్చే పరిస్థితిలో ఉన్నట్లు కనిపిస్తోంది. దీనికి సంబంధించిన వివరాలను లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, మూడవ అదనపు జిల్లా కోర్టు జడ్జి పి కమలాదేవి బుధవారం కోర్టు ప్రాంగణంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు రోజుల క్రితం తాను బయటకు వస్తుండగా మతిస్థిమితం లేక ఒంటిపై సగం దుస్తులు కప్పుకొని అక్కడక్కడ తిరుగుతున్న యువతిని చూచానని దీంతో ఆమె ఆచూకీ గమనించాలని తమ సిబ్బందితో పాటు పోలీసులకు తెలియజేశానన్నారు. ఆమె సుమారు పది రోజుల నుంచి కాకినాడ నగర ప్రాంతాల్లో ఈ విధంగా తిరుగుతుందని పోలీసులు బదులివ్వడంతో తాను ఆశ్చర్యానికి గురయ్యానన్నారు.

ఈ విషయంపై ఆమెకు మానసిక వైద్యం అందివ్వాలని వైద్యులు దిశ వన్ స్టాప్ సిబ్బంది తెలియడంతో తాను ప్రత్యేకంగా రిసెప్షన్ అనే ఆర్డర్ నిచ్చానని దీంతో ఆమెకు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు వైద్యం అందిస్తున్నారని చెప్పారు. ఆమె వివరాలు కొద్దిగా తెలుసుకున్నామని కమలాదేవి చెప్పారు. ఆ యువతి కాకినాడ నగరానికి చెందినట్లుగాను వైద్య విద్య చదివినట్లుగా విచారణలో తేలిందన్నారు. త్వరలోనే ఆ యువతిని పూర్తి వివరాల సేకరించిన పిమ్మట వారి ఇంటికి పంపిస్తామని చెప్పారు. ఈ విధంగా మతిస్థిమితం లేక ఎంతోమంది యువతులు దుస్తులు లేకుండా తిరిగేవారు ఉన్నారని వారి పట్ల ఎంతో దయగా వ్యవహరించాలని వీరి కోసం ప్రభుత్వం అందిస్తున్న సేవలను ఉపయోగించుకుని అండగా నిలవాలని కమలాదేవి హితవు పలికారు.

# వాకలపూడి లో ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హెూమ్ ఫర్ సీనియర్ సిటిజన్స్ సొసైటీని సందర్శించిన జిల్లా కలెక్టర్ షణ్ముఖన్ సగిలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ రూరల్ మండలం వాకలపూడిలో ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెడ్ క్రాస్ హెూమ్ ఫర్ సీనియర్ సిటిజన్స్ (ఓల్డేజ హెూమ్) ను బుధవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్..రాష్ట్ర ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ వైడీ రామారావుతో కలిసి సందర్శించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా వృద్ధులకు అందిస్తున్న సదుపాయాలు, ఇతర వసతులను ఈ సందర్భంగా వైడీ రామారావు..జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ వాత్సల్య హెూమ్ ఫర్ సీనియర్ సిటిజన్స్ గదులను పరిశీలించి, వృద్ధులతో ముచ్చటించారు. అనంతరం జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కాకినాడ సాంబమూర్తి నగర్ నిర్వహిస్తున్న ప్రభుత్వ అంధుల ఆశ్రమం ప్రత్యామ్నాయ భవనాల పరిశీలనలో భాగంగా తిమ్మాపురంలోని రెడ్ క్రాస్ గ్రీన్ ఫీల్డ్ అంధుల ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించారు. అంధ విద్యార్థులకు అందిస్తున్న విద్యా బోధన, కల్పిస్తున్న ఇతర సదుపాయాలను అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ నేరుగా అంధ విద్యార్థులతో మాట్లాడి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో అంకితభావంతో ఇండియన్ రెడ్ క్రాస్ చేస్తున్న వివిధ సేవల పట్ల సంతృప్తిగా ఉందన్నారు. సీనియర్ సిటిజన్స్ కి, అంధ విద్యార్థులకు రెడ్ క్రాస్ సిబ్బంది ఆహ్లాదకరమైన వాతావరణంలో అమూల్యమైన సేవలు అందిస్తున్నారని జిల్లా కలెక్టర్ కొనియాడారు. అదే విధంగా కాకినాడ సాంభమూర్తి నగర్ లోని ప్రభుత్వ అంధుల ఆశ్రమంకి ప్రత్యామ్నాయ భవనం నిమిత్తం కాకినాడ పట్టణంలోని వివిధ భవనాలను పరిశీలిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ప్రజా పరిషత్ డిప్యూటీ సీఈవో రాంమ్ గోపాల్, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికలలో బిజెపి పార్టీని గెలిపించాలి

## బిజెపి జిల్లా అధ్యక్షుడు బిక్కిని విశ్వేశ్వరరావు


ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ సిటీ నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండల సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు ట్రెజరీ కాలనీ లో పోనుగుపాటి చిన్నసుబ్బారావు బీజేపీ కార్యాలయం నందు జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు పాల్గొన్నారు కాకినాడ సిటీ లో ఉన్న 4 మండల కమిటీ సభ్యులతో మాట్లాడి అక్కడ ఉన్నటువంటి బూత్ కమిటీలు మరియు మండలాల కమిటిలు పూర్తి చెయ్యాలని రాబోయే రోజుల్లో కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికలు జరుగబోతున్న సందర్భంలో ప్రతి వార్డులో పార్టీ బలోపేతం చెయ్యాలని దిశనిర్దేశం చేశారు అలాగే ఈమధ్యకాలంలో స్వర్గస్థులుఐనా బీజేపీ సీనియర్ నాయకులు నేతి గోపాలకృష్ణ నివాళులర్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు యెనిమిరెడ్డి మాలకొండయ్య, దాట్ల సూర్యనారాయణ రాజు, సాలగ్రామ లక్ష్మిప్రసన, తుమ్మల పద్మజా, పైడా వెంకటనారాయణ, కొక్కిలాగడ గంగారాజు, గొడి వెంకట్ సత్యవతి, పెండెం శ్రీదేవి, దువ్వూరి సుబ్రహ్మణ్యం , చోడిశెట్టి రమేష్ బాబు , సదానాని , పానకల రామకృష్ణ , చెక్క రమేష్ , కవికొండల చలపతి , త్రినాద్ దేవ్, గొల్లపల్లి శివ,పేరూరి మాధవి , గానాల భాగ్యలక్ష్మి, జ్యోతుల రాజేష్ , దొడ్డి వీరేంద్ర,కళ్యాణ్ ,మొసలిగంటి సురేష్, తదితరులు పాల్గొన్నారు

# రెడ్ క్రాస్ స్టూడెంట్స్ ట్రస్ట్ సేవల అభినందనీయం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




కాకినాడ పరిసర ప్రాంతాలలో రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్ (1978) చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్య, ఆరోగ్యం, స్వయం ఉపాధికి సహాయ సహకారాలు అందించడం అభినందనీయం అని ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ గొర్తి సుబ్బారావు పేర్కొన్నారు. కాకినాడ ఎన్ఎఫ్సిఎల్ రోడ్లో గల డాక్టర్ బాదం బాలకృష్ణ క్లినికల్ ల్యాబ్ ప్రాంగణంలో రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్ 1978 చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 1లక్ష రూపాయలు చెక్కును భద్రాచలం వృద్ధాశ్రమానికి విరాళంగాను, మరో లక్ష రూపాయలు 4గురు పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ గానూ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ట్రస్ట్ అధ్యక్షుడు బాదం బాలకృష్ణ అధ్యక్షత వహించగా ట్రస్ట్ సభ్యుడు గొర్తి సుబ్బారావు ముఖ్యఅతిథిగా పాల్గొని విరాళం చెక్కులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ ట్రస్ట్ చేస్తున్న సామాజిక సేవా కార్య క్రమాలలో తాను భాగస్తుడు కావడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. బాదం బాలకృష్ణ మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా రెండు లక్షల రూపాయల విరాళం చెక్కులను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ ట్రెజరర్ జగన్నాధరావు, సభ్యులు సీమకుర్తి పాపారావు, బోడా ఆనంద్, రామ్ చరణ్, పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh.
and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR. Cell :9110780469/ 9502116677